Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
సంపుటి:4 సంచిక:164
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
ఆదివారం 04, ఫిబ్రవరి-2024
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## మరింత పటిష్టంగా భారత నావికా దళం



3లో..

# కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది

- గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలా లేదు
- గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు
- హైదరాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు
- కూకట్‌పల్లి సమీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి3 : హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... డూ డూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబంధు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల మిగతా 2లో..

# రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేస్తాం

- పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నాం
- మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి3 : తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పది ఏళ్లలో రెవెన్యూ శాఖను, యంత్రాగాన్ని, వ్యవస్థను, దుర్వినియోగ పరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ ప్రభుత్వం తగు చర్యలకు ఉపక్రమించిందని, ఆ దిశలో పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం కేరళ ప్రభుత్వ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి కె.రాజన్, ఆ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ కార్యదర్శి సాంబశివరావ్, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ కూడా పాల్గొన్నారు. కేరళ రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ స్కీమ్‌తో పాటూ రెవెన్యూ విభాగం పనితీరు, వాటి వివరాలను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని, అదే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని ఈ విభాగం సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, అకాంక్షలు నేరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పెదవి విప్పని సిఎం రేవంత్
- మేనిఫెస్టో హామీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి
- కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్



వివరాలు 2లో..

## తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?



- తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా
- దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్
- భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

భద్రాచలం,ఫిబ్రవరి3 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే అబద్ధమేనని హరీశ్ రావు ఆరోపించారు. అసెంబ్లీలోనూ అబద్దాలే.. ఆదిలాబాద్ లోనూ అబద్దాలేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చింది బీఆర్ఎస్సే అని గుర్తు చేశారు. మిగతా 3లో..

## ఇంద్రవెల్లి సభతో బిఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు



- అందుకే విమర్శలు చేస్తేన్నారు
- ప్రియాంక రాకపైనా కవిత అక్కసు
- ప్రియాంక కాలిగోటికి కూడా కవిత సరిపోరు
- ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,ఫిబ్రవరి3 : ప్రియాంక గాంధీ చేతు లమీదుగా మహిళలకు 500కే గ్యాస్ సింలిండర్ పథకం అమలు చేస్తే అడ్డుకుంటామని, నల్లబెలూన్లు ఎగురేస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంతకన్నా దుర్మార్గం మరోటి ఉండదన్నారు. ప్రియాంక కాంగ్రెస్ అగ్రనేత అన్న విషయం కవిత తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రియాంక కాలి గోటికి కూడా కవిత సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నా రని విమర్శించారు. అందుకే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రియాంకది త్యాగాల కుటుంబం అయితే.. కవితది అమరుల త్యాగాల మీద రాజభోగాలు అనుభవిస్తున్న మిగతా 2లో..


## బిఆర్ఎస్‌ను బొందపెట్టడం ఆ ఇద్దరితోనే కాలేదు

- ఇప్పుడు రేవంత్‌తో ఏమవుతుంది: వినోద్ కుమార్



కరీంనగర్,ఫిబ్రవరి 3 : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని బొందపెడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమట్‌రెడ్డి మాట్లాడుతు న్నారని.. వీరిద్దరి గురువులైన చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతోనే కాలేదని.. వీళ్లిద్దరితో ఏమవుతుందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ కార్యక్రమానికి మాజీ మంత్రి గంగుల కమలాకర్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం పదవులను తృణపాయంగా వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్‌దన్నారు. పార్లమెంట్‌లో ఇద్దరం ఎంపీలం ఉండి తెలంగాణ కోసం పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇస్తామంటే నవ్వారని.. కృష్ణ, గోదావరి నదులపై పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టి లక్షల ఎకరాలకు సాగునీళ్లిచ్చిన ఘనత బీఆర్ఎస్ మిగతా 3లో..

## ప్రజానాడి



# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

- సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం
- అసెంబ్లీ సమావేశాలు, హామీలపై చర్చించే ఛాన్స్



హైదరాబాద్,ఫిబ్రవరి3 : తెలంగాణ కేబినేట్ భేటీ ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరునుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు పనులతో పాటు, వచ్చే అసెంబ్లీ సమావేశాలపై భేటీలో చర్చించనున్నారు. అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అలాగే వివిధ శాఖల్లో గత ప్రభుత్వంపు అవినీతిపైనా చర్చించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి పెట్టనున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి తొలి బడ్జెట్ సమావేశాలు నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు చెబుతున్నారు. అంతకుముందు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ మంత్రి వర్గ సమావేశంలో ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీలపై చర్చించడంతోపాటు అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశముంది. వీటిలో రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసే అంశాలపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. ఈ రెండు పథకాలతోపాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుక దోహదం చేసినవిగా భావిస్తున్న మరో రెండు, మూడు పథకాలపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. కేబినెట్ భేటీలో చర్చించాల్సిన అంశాలపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి ఈ సమావేశాలు ఉండను న్నాయి. తొలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. మిగతా 3లో..

## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

- ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే
- ఛార్టెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం
- ఫూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి



మిగతా 2లో..

# బిఆర్‌ఎస్‌కు వరుస షాక్‌లు

- పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ డిప్యూటి సిఎం రాజయ్య
- పార్టీలో అవమానాఆలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి
- త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం



జనగామ,ఫిబ్రవరి3:బిఆర్‌ఎస్‌కు మరో షాక్ తగిలింది. స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య భారాసను వీడుతున్నట్లు ప్రకటించారు. బిఆర్‌ఎస్‌కు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీలో అవమానాలను భరిస్తున్నానని, ఇక తట్టుకోలేక బట యకు రావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. కాంగ్రె స్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలో అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేర ట్లేదని స్పష్టం చేశారు.'భారాసలో మానసిక క్షోభకు గురయ్యా. పార్టీలో నాకు సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే అవకాశమే దక్కడం లేదు. కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉంది. వారితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. పార్టీ విధివిధానాలు నచ్చట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సరికాదు. నేను 15 ఏళ్లు కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ కోసం పోరాడా. పరిచయాలు ఉన్నంత మాత్రాన పార్టీ మారతాననడం సమంజసం కాదు' అని ఆయన అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్నాను. నాకు చేసిన అవమానం మానసిక వేదనను, భరించలేని బాధను కలిగించింది. ప్రస్తుత పార్టీ విధివిధానాలు నచ్చడం లేదు. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అతి త్వరలో కేసీఆర్‌కు నా రాజా నామా లేఖ పంపిస్తా. నాకు టికెట్ ఇవ్వకపోవడం కారణంగా మాదిగ సామాజికవర్గ అస్తిత్వం మీద దెబ్బపడింది. నా సామా జిక వర్గానికి క్షమాపణలు చెబుతున్నా. ఆరు నెలలుగా ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నాను. అధిష్టానం మాట్లాడు తుందని.. స్పందిస్తుందని ఎదురుచూశా. కానీ, ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినా... 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవమానం చేసినా... విధేయుడిగా ఉన్నానన్నారు. ముఖ్య నేతలు ప్రజలతీర్పు అంగీకరించక పోవడం కలిచి వేసిందని, క్షేత్ర స్థాయిలో బీఆర్ ఎస్ పార్టీకి ఆదరణ కరువైందన్నారు. స్థానిక, రాష్ట్ర నాయకత్వం లోపంతో కార్యకర్తలు, నాయకులు కష్టాల పాలవుతున్నారని, ప్రజా సమస్యలు కేసీఆర్ దృష్టికి తీసుకుపోయే పరిస్థితి ఈరోజుకీ లేదన్నారు. మాదిగ ఆస్థి త్వంపై దెబ్బ కొట్టేలా బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని తాటికొండ రాజయ్య ఆరోపించారు.ఇక మున్ముందు బీఆర్ ఎస్‌కు మరింత గడ్డుకాలం తప్పదు. ఏ పార్టీలో చేరబోయేది త్వరలో ప్రకటిస్తా. నా అనుచరులు, సామాజిక వర్గ నేతలతో మరోసారి మట్లాడాలి' అని రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి సమ క్షంలో ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రిగా రాజయ్య పనిచేశారు. ఆయన రాజీనామాతో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

## షర్మిలపై అసభ్య పోస్టులపై స్పందించరా

### షర్మిల సేవలను విస్మరించిన జగన్

### మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్




హైదరాబాద్,ఫిబ్రవరి3 : షర్మిల రాజశే ఖర్ రెడ్డి కూతురు కాదు' అని ఆరోప ణలు చేస్తూ వచ్చిన పోస్టర్లపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు స్పందించారు. శనివారం మీడి యాతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారని.. సొంత చెల్లికి అవమానం జరుగుతుంటే జగన్‌కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. షర్మిల, సునీతలపై జగన్‌కు గౌరవం లేదన్నారు. సొంత చెల్లెళ్ళపై ప్రేమ లేని జగన్ మహిళా సాధికారత అని ముచ్చట్లు చెబుతారని మండిపడ్డారు. షర్మిలపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనని బెదిరిస్తున్నారని వివేకా కూతురు బాధపడుతోందన్నారు. కాంగ్రెస్ లేకపోతే జగన్ ఎక్కడ ఉండేవారని వి.హనుమంతరావు ప్రశ్నించారు. షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని ఆరోపణలు చేస్తూ పోస్టర్స్ వేస్తుంటే జగన్ సైలెంట్‌గా ఉండడం ఏంటని నిలదీశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల అన్నకి సపోర్ట్ చేశారని.. ఆయన సిఎం కావడానికి తనవంతుగా ప్రచారంతో కృషి చేశారని అన్నారు. అయితే రాజకీయాల కోసం జగన్ ఇంత దిగజారుతారా అంటూ విమర్శించారు. షర్మిలపై ఇలాంటి పోస్టర్స్ వేస్తుంటే బాధగా ఉందన్నారు. ఇప్పటికైనా చెడు సంప్రదాయాలని జగన్ పక్కన పెట్టాలని హితవుపలికారు. పవర్ ఉందని జగన్ ఎగిరెగిరి పడితే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జగన్ తన సొంత చెల్లెలిపై కక్ష సాధింపు మానుకోవాలన్నారు. సునీత న్యాయం కోసం పోరాడుతోందని తెలిపారు. షర్మిలపై పోస్టర్స్ వేసిన వాళ్లపై జగన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు చెల్లికి అవమానం జరుగుతున్నా జగన్ పట్టించుకోవడం లేదని.. రేపు తల్లికి అవమానం జరిగినా పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఏపీకి వెళ్ళగానే జగన్‌కు భయం పట్టుకుందన్నారు.

## నిస్వార్థంగా పనిచేయడం..అంకితభావం

### ఇవే నన్ను భారతరత్నకు చేరువ చేశాయి

### పురస్కార ప్రకటనపై అద్వానీ మనోగతం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: భారతరత్న పుర స్కారం వరించడంపై మాజీ ఉప ప్రధా ని, రాజనీతిజ్ఞుడు, బీజేపీ కురు వృద్ధు డు లాల్ కృష్ణ అద్వానీ తొలిసారి స్పం దించారు. అత్యంత వినమ్రత ,కృతజ్ఞ తతో ప్రదానం చేసిన 'భారతరత్న'ని తాను గర్వంగా అంగీకరిస్తున్నానని అ ద్వానీ అన్నారు. ఇది ఒక వ్యక్తిగా తన కు దక్కిన గౌరవం మాత్రమే కాదని, జీవితాంతం శక్తి మేరకు సేవ చేయ డానికి తాను అవలంబించిన ఆదర్శాలు, సూత్రాలకు కూడా దక్కిన గౌరవంగా భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. ' నేను 14 సంవత్సరాల వయస్సు లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో వాలంటీర్‌గా చేరిన నాటి నుంచి జీవితంలో నాకు అప్పగించిన ప్రతి పనినీ నాకు ఇష్టమైన దేశం కోసం అంకితభావంతో, నిస్వార్థంగా సేవ చేశాను. 'ఇదం న మమ్' (ఈ జీవితం నాది కాదు. నా జీవితం నా దేశం కోసం) నా జీవితాన్ని ప్రేరేపించింది'.'భారత రత్న దక్కిన సంద ర్భంగా నేను సన్నిహితంగా పనిచేసిన ఇద్దరు వ్యక్తులు- పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయిలను కృతజ్ఞతతో స్మరించుకుంటున్నాను. ప్రజాజీవితంలో, నా ప్రయా ణంలో కలిసి పనిచేసిన లక్షలాది మంది నా పార్టీ కార్యకర్తలు, స్వయంసేవకులు, ఇతరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.నా కుటుంబ సభ్యులందరికీ, ముఖ్యంగా నా ప్రియమైన భార్య కమలకు ధన్యవాదాలు. వీరంతా జీవితంలో నాకు అండదండగా నిలిచారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ఈ పురస్కారాన్ని అందించినం దుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మన దేశం గొప్ప తనం కీర్తి శిఖరాగ్రానికి పురోగమిస్తోంది' అంటూ ఎల్‌కే అద్వానీ ప్రకటన విడుదల చేశారు.

## ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

### అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి



హైదరాబాద్,ఫిబ్రవరి3 : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహ మ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబే ద్కర్ సచివాలయంలోని కార్యాల యంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది

(మొదటిపేజీ తరువాయి)

తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్దిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశా రు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. చీకటి ఉంటేనే వెలుతురు తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 39 స్థానాలు వచ్చా యన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యత నెరవేర్చాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద సీఎంనోరు పారేసుకుంటు న్నాడని కేటీఆర్ ఆక్షేపించారు.తమకు నోరు ఉందని, వంద రోజుల వరకూ తామూ ఓపిక పడతామన్నారు.ఇప్పుడుహైదరాబాద్‌గల్లీల్లోకివాటర్ ట్యాంకర్లు వస్తున్నాయన్నారు.

## ఇంద్రవెల్లి సభతోబిఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు

(మొదటిపేజీ తరువాయి)




కుటుంబమని ధ్వజమెత్తారు.ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం..బీఆర్ఎస్‌లా ప్రజాధనం దుర్వియోగం చేయలేదని చెప్పారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఎస్టేట్ గా భావించి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే స్తామని అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటున్న బీఆర్ఎస్ కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సాగు చేయని భూమికి రూ.14 లక్షల రైతుబంధు తీసుకున్నారు.. ఇలా కోట్లాది రూపాయల రైతుబంధు మింగిన వారెవరో కక్కిస్తామన్నారు. అసలైతన రైతులకు రైతుబంధు ఇస్తామని చెప్పారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత ఇంద్రవెల్లి సభ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ నిధులు ఎలా ఉపయోగించారని కవిత ప్రశ్నించారు. ఏ హోదాలేని ప్రియాంక గాంధీని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీని పిలిస్తే నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

- ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే
- ఛార్టెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం
- పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి3 : రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకా గాంధీని ఏ హోదాలో ఆహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరిగిన సభ ఖర్చెంత అని నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్లలో ఢిల్లీకి వెళుతున్నా రు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంతని ప్రశ్నించారు. తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించా లని కోరుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే కోరుకుంటున్నారు' అని అన్నారు.'ప్రతి రోజూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు పార్టీ టికెట్లు ఇచ్చారు. అటువంటప్పు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా?' అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి 'యూటర్న్ సీఎం' అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నా రని అన్నారు. ప్రభుత్వ హామీలపై 100 రోజుల తర్వాత ప్రజా క్షేత్రంలో ఖచ్చితంగా నిలదీస్తాం అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా తప్పులు తెలుసుకోవాలన్నారు. అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 500 గ్యాస్ పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలుస్తామని అంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఏ హోదాలో పిలుస్తారని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్‌గానైనా గెలిచారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలిస్తే నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతామని కవిత స్పష్టం చేశారు. కుటుంబ పాలన అని కేసీఆర్‌పై ఏడ్చిన కాంగ్రెస్ 22 కుటుంబాలకు టికెట్ ఇచ్చిందని కవిత ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నోటా ఇప్పటి వరకు జై తెలంగాణ అన్న మాట రాలేదని, అమరులకు కనీసం నివాళులు కూడా అర్పించలేదన్నారు. అమర జ్యోతి వద్దకు వెళ్ళే తీరిక కూడా లేదని విమర్శించారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెడతారా లేదా? అని ప్రశ్నించారు. బీసీ జనగణన చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు మీరు చేసిన నియామకాల్లో ఎస్సీ, బీసీల వాటా ఎంత అని నిలదీశారు. అందరినీ పిలిచినట్లే కంచ ఐలయ్యను తమ రౌండ్ టేబుల్ సమావేశానికి పిలిచామని కవిత అన్నారు. సీఎం దగ్గర మార్కులు కొట్టేయడానికి కంచ ఐలయ్య అలా మాట్లాడారని అన్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఇకపోతే గత అరవై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కవిత అన్నారు. ముఖ్యమంత్రి నోట ఇప్పటివరకూ జై సోనియమ్మ అనే తప్ప జై తెలంగాణా అని ఒక్కసారి కూడా రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సభల కోసం ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నారని ఇది ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సోదరులు జిల్లా సమీక్షా సమావేశాల్లో ఏ హోదాతో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జ్యోతీరావు పూలే విగ్రహాన్ని పెడతారా పెట్టరా ముఖ్యమంత్రి తేల్చి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీకి ప్రత్యేక విమానాల్లో వెళ్తున్నారని, వీటిని డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని కవిత ప్రశ్నించారు.

## రాజకీయాల్లోకి దిగిన భట్టి సతీమణి

- ఖమ్మం లోక్‌సభ టిక్కెట్ కోసం భారీ ర్యాలీ
- ర్యాలీగా వచ్చి గాంధీభవన్‌లో దరఖాస్తు
- టిక్కెట్ ఎవరికిచ్చినా గెలుపుకోసం కృషి చేస్తా

హైదరాబాద్,ఫిబ్రవరి3 : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం పార్లమెంట్ సీట్ కోసం దరఖాస్తు సమర్పిం చారు. తన మద్దతుదారులతో కలిసి అట్టహాసం గా గాంధీ భవన్‌కు వచ్చి స్వయంగా దరఖాస్తు చేశారు. ఇప్పటికే ఆమె మద్దతుదారులు ఒక సారి దరఖాస్తు సమర్పించారు. శనివారం ఆమె స్వయంగా వచ్చి అప్లికేషన్ ఇచ్చారు. ఈ నేప థ్యంలో ఆమె అనుచరులు బ్యాండ్ మేళా, టపా సుల మోతలతో గాంధీ భవన్ వద్ద హంగామా చేశారు. అంతకుముందు దాదాపు 500 కార్ల కాన్వాయ్ తో ఖమ్మం నుంచి ఆమె భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఖమ్మం నగరంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భారీ కాన్వాయ్ తో ర్యాలీగా హైదరాబాద్ వచ్చారు. ప్రత్యక్ష రాజకీ యాలలో వస్తున్నానని, ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. సోనియా, ప్రియాంక పోటీకి దిగినా.. లేక హైకమాండ్ ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమందరి లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు పలువురు నాయకులు ఆసక్తి చూపడంతో ఆసక్తి నెలకొంది. ఇటీవల మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ప్రెస్ మీట్ పెట్టి ఇక్కడి నుంచి సోనియా గాంధీ పోటీ చేస్తారని లేకుంటే, తానే బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. ఇదే సీటు కోసం కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి, మరో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసా ద్‌లు కూడా పోటీలో ఉన్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే.. ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి బరిలో ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ హాట్‌సీటుగా మారిందనే చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టా త్మకంగా తీసుకుంది. రాష్ట్రంలోని 19 పార్లమెంట్ స్థానాలున్నాయి.ఈ 17 స్థానాల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తుంది.

## పదేళ్ల తరవాత అద్వానీకి గుర్తింపు

### భారతరత్న ప్రకటనపై కాంగ్రెస్ నేత ఆల్కా లాంబా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 : బీజేపీ అగ్రనేత, దేశ మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి భారతరత్న ఇవ్వనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటిండంపై కాంగ్రెస్ ప్పందించింది.. దీనిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందించారు. ఎల్‌కే అద్వానీకి అభినందనలు తెలిపిన ఆమె, త్వరలోనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు కూడా భారతరత్న ఇస్తారేమోనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయ లబ్ది కోసం ప్రతిదీ చేస్తారని ఎద్దేవా చేశారు. చాలా కాలానికి ఎల్‌కే అద్వానీకి ప్రభుత్వ గౌరవం దక్కిందని, అయితే పదేళ్లలో అసలు గౌరవం దక్కలేదని కాంగ్రెస్ నేత ఉదిత్ రాత్ అన్నారు. ప్రతి కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆయనను విస్మరిస్తూనే ఉన్నారన్నారు. ఆయనను కనీసం రాష్ట్రపతిగా కూడా చేయలేదన్నారు. ఏదైతేనేం చివరికి భారతరత్నతో సత్కరించడం సంతోషమన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్ల పదవీకాలంలో ఇప్పటివరకు 7 మంది వ్యక్తులకు వారి విశిష్ట సేవలకు భారతరత్న అవార్డును ప్రదానం చేసింది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో ప్రారంభించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రదానం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ప్రముఖ భారతీయ జనతా పార్టీ నాయకుడు, దేశ మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్నను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. మోడీ ప్రభుత్వంచే భారతరత్న అవార్డు పొందిన ఏడుగురు వ్యక్తులలో ముగ్గురు భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో సంబంధం కలిగి ఉన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పెదవి విప్పని సిఎం రేవంత్
- మేనిఫెస్టో హామీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి
- కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్



హైదరాబాద్,ఫిబ్రవరి3 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసమే మోసపూరిత హామీలు ఇచ్చిందని, మేనిఫెస్టోను పట్టించుకోవడం లేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదని రేవంత్ రెడ్డి అన్నారని.. ప్రతి హామీని అమలు చేస్తామని వందల సార్లు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని చెప్పారు. కానీ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మాట తప్పుతున్నారని.. అందుకు సాక్ష్యం మీ మేనిఫెస్టోనే అన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం.. అధికారంలోకి రాగానే 2024 ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ -1 నియామకాలను చేపట్టాల్సి ఉంది. అందులో డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు మొదలుకుని 24 రకాల పోస్టులను భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఫిబ్రవరి 2 గడిచినా కానీ ఇప్పటి వరకు జాబ్ నోటిఫికేషన్ల ఊసే లేదని.. కనీసం నోటిఫికేషన్ కు సంబంధించి ప్రకటన కూడా లేదన్నారు. మీరు పవిత్రంగా భావించే భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి మేనిఫెస్టోను మీరే అమలు చేయకుంటే ఎట్లా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పవిత్ర గ్రంథమంటే మీకు అంత చులకనా? ఎలక్షన్ వరకే మేనిఫెస్టో మీకు పవిత్ర గ్రంథమా? తరువాత మీకు అది చిత్తు కాగితమా? అంటూ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగులు పదేళ్లుగా ఉద్యోగాల్లేక అల్లాడుతున్నరని కాంగ్రెస్ నేతలే పలుమార్లు ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ సర్కార్ నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని.. వెంటనే గ్రూప్-1 నియామకాలకు నోటిఫకేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లోనే ఏప్రిల్ 1 నాటికి గ్రూప్ -2 నోటిఫికేషన్ ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి కనుక ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముంది. మార్చి, ఏప్రిల్ లో ఎన్నిక లుండే అవకాశముందని... గ్రూప్ -1 తోపాటు గ్రూప్ -2 నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.వంద రోజు ల్లో 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తామన్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయ్యింది. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశముంది. 6 గ్యారంటీ హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏప్రిల్ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండే అవకాశముంది. కనుక కాంగ్రెస్ 6 గ్యారం టీలను తక్షణమే అమలు చేయాలని.. అందుకు సంబంధించి నిధులను పూర్తిగా సమీకరించుకోవాలని సూచించారు. యా సంగి సీజన్ మొదలై రెండు నెలలైనా.. రైతు బంధు వేయలేదని, ఎకరాకు 15 వేల రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం చాలా మంచి స్కీం, కానీ ఆ పథకం అమలుతో ఆటో డ్రైవర్లు గిరాకీ లేక అల్లాడుతున్నారని.. కొందరు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. గిరాకీ లేక ఇల్లు గడవక ఉన్న ఆటోను ఓ ఆటో డ్రైవర్ ప్రగతి భవన్ వద్ద ఆటోను తగలబెట్టడం బాధాకరం అన్నారు. ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్షణమే ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత దారుణం

### జూరాల ప్రాజెక్ట్ వద్ద నిరసన తెలిపిన బండ్ల

గద్వాల,ఫిబ్రవరి3 : కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గద్వాల జిల్లాలోని జూరాల జలాశయంపై ధర్నకు దిగారు. పార్టీ కార్యకర్తలు, రైతులతో కలిసి బరాజ్‌పై భైటాయించి నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కేఆర్ఎంబీ పరిధిలోకి ఉమ్మడి పాలమూరు జలషాయం వెళ్తే భవిష్యత్‌లో కృష్ణనది పరివాహక ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో గద్వాల నియోజకవర్గంలోని చెరువులు ఎండిపోవడంతోపాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి.. పాలమురును ఎడారిగా మార్చబోతున్నాడని ఆరోపించారు. దీనిని అడ్డుకోకపోవడం దురదృష్టకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గకపోతే రైతుల పక్షాన నిలబడి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కృష్ణాజలాల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహబూబ్‌నగర్ ..నా అడ్డా

### మాజీ ఎంపి జితేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 3 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీలో ఎంపీ టికెట్ కోసం ఆశావాహులు తీవ్రంగా యత్నిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎంపీ టికెట్ తమకే అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయంటూ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్‌కు సంబంధించి బీజేపీ నేత,మాజీ ఎంపి జితేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. 'మహబూబ్‌నగర్ గడ్డ.. జితేందర్ రెడ్డి అడ్డా. మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ నాదే. నాకు ఢిల్లీ పెద్దల ఆశీర్వాదముంది. టికెట్ కోసం ఎవరైనా ప్రయత్నాలు చేసుకోవచ్చు. డీకే అరుణకు టికెట్ ఇస్తే.. ఆమెకు సహరించే విషయంపై అప్పుడు ఆలోచిస్తాను' అని చెప్పుకొచ్చారు. పార్టీ బలోపేతం కోసం తాను ఏం చేశానో పార్టీ పెద్దలకు తెలుసన్నారు. తన పనితనం ఆధారంగానే మహబూబ్‌నగర్ టికెట్ వస్తుందని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఎంపీగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి కృషి చేశానన్నారు. 'నా కుమారుడి ఇన్కం టాక్స్ వేరు. నా ఇన్కం టాక్స్ వేరే. నా కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని.. నాకు ఎంపీ టికెట్ ఇవ్వకూడదని ఏమిలేదు' అని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ అవగాహన ఉందన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై గతంలో సీబీఐ విచారణ కోరిన సీఎం రేవంత్ ఇప్పుడు ఎందుకు విచారణ కోరటం లేదని ప్రశ్నించారు. మోదీ చరిష్మా ముందు కాంగ్రెస్ నిలబడలేదని.. తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలుస్తామని జితేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## పద్మశ్రీ దాసరి కొండప్పకు బలగం టీమ్ సన్మానం

### లక్ష రూపాయాల నజరనానా అందచేత

హైదరాబాద్,ఫిబ్రవరి 3 : అంతరించి పోతున్న కళలకు జీవం పోసేందుకు కేంద్రం కళాకారులను ఆదరించి ఇటీవల పద్మ అవార్డులు ప్రకటించింది. బుర్ర వీణ కళకు తన జీవితాన్ని అంకితం చేసి, ఆ కళ పరిరక్షణకు కృషి చేస్తున్న నారాయణ పేట జిల్లా, దామర్ గిద్ద మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు సినీ ప్రముఖుల నుంచి తెలంగాణ కళాకారుల వరకు ప్రశంసలు అందుతున్నాయి..సన్మానాలు జరుగుతున్నాయి.తాజాగా బలగం సినిమా చిత్ర బృందం దాసరి కొండప్పను కలిసి సత్కరించింది. అంతేకాకుండా ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు లక్ష రూపాయలు బహుమతిగా అందజేశారు. ఆయనతో కాసేపు పాటను పాడించారు. బలగం సినిమాలో దాసరి కొండప్ప పాడిన అయ్యో శివుడా యేమాయె..యేనకటి దానికి సరిపోయే అయ్యో శివుడా యేమయే..యేనకటి దానికి సరిపోయింది పాట ప్రజల్ని ఎంతోగాను ఆకట్టుకుంది. బలగం సినిమా తెలంగాణ నాడిని..ప్లలెటూరి ప్రేమలని..ప్రతి ఇంట్లో బంధాలని..చాలా సహజంగా అందరికీ నచ్చేలా చూపి కళ్ళు తెరిపించింది. దీంతో చాలా మంది 'మీరే నా బలం..మీరుంటేనే నా బలగం' అనుకునేలా బలగం సినిమా చేసింది.

## ప్రజల క్షేమం కోరి రాహుల్ యాత్ర

### మోడీని ఓడిస్తేనే ప్రజలకు మేలు

### ఢిల్లీ సభలో మల్లి కార్జున ఖర్గే పిలుపు



నయూఢిల్లీ,ఫిబ్రవరి 3 : మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఒకవేళ ఈ పోరాటం విఫలమైతే మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు తప్పవ న్నారు. పార్టీలో ఏఒక్కరూ తీసుకోని సాహసోపేత నిర్ణయం రాహుల్ తీసుకున్నారని కొనియాడారు. ఈమేరకు తూర్పు దిల్లీలో జరిగిన 'న్యాయ్ సంకల్ప్ సమ్మేళన్' ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని ఖర్గే అన్నారు. ప్రతికూల, శీతల వాతావరణంలో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. భాజపా అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ పోరాటం అని చెప్పారు. 'ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు ఇవ్వకపోతే మోదీకి బానిసలుగా మిగిలిపోవాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు.యువతకు ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి రప్పిస్తామంటూ బూటకపు హామీలతో మోదీ గద్దెనెక్కారని ఖర్గే విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే మోదీ గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే.. కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన 411 మంది శాసనకర్తలపై కేసులు పెట్టి.. భాజపా జైలుకు పంపిందన్నారు. విపక్ష పార్టీ ఎమ్మెల్యేలపై కేసులు పెట్టి ఆయా రాష్టాల్లో అధికారం చేపడుతోందని దుయ్యబట్టారు. ఝార్ఖండ్‌లో ఆ పార్టీ చేస్తున్న కుటిల యత్నాలు ఎంతమాత్రం ఫలించవన్నారు. దిల్లీలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అటవీ ప్రాంతంలో చిరుత అనుమానాస్పద మృతి

### ఎల్కిచర్ల అటవీ ప్రాంతంలో ఘటన

రంగారెడ్డి,ఫిబ్రవరి 3 : అడవిలో చిరుత పులి అనుమానాస్పదంగా మృతి చెందింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం పెద్ద ఎల్కిచర్ల అడవిలో ఈ ఘటన చోటు చేసుకుంది. చిరుత పులి అనుమానస్పదంగా మృత్యు వాత పడిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. గత ఐదారు రోజుల క్రితమే.. చిరుత చనిపోయినట్లు ప్రాథమిక అంచనాగా అధికారులు గుర్తించారు. అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని చిరుత కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఆ తర్వాత చిరుత పులి మృతికి కారణాలను పరిశీలిస్తున్నారు. పెద్ద ఎల్కిచర్ల పెద్దడవి 654 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ అడవిలో క్రూర మృగాలు ఉన్నట్టు గ్రామస్తులు చెబుతున్నారు. అయితే గొర్ల కాపరులకు చిరుత మరణించిన విషయం తెలుసుకొని గ్రామంలో ఈ సమాచారాన్ని చెప్పారు. దీంతో సమాచారం అందుకున్న అటవి శాఖ సిబ్బంది, పోలీసులు ప్రస్తుతం సంఘటనా స్థలాన్ని సందర్శించి సంఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. చిరుత పులి పోస్టుమార్టం అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపామని చెప్పారు. ఇదిలా ఉంటే క్రూరమృగాలు సంచరిస్తున్నఈఅటవీచుట్టుపక్కల గ్రామాలలోప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, అటవీ శాఖ అధికారులు చిరుత పులులు జనావాసాల్లోకి రాకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

తొమ్మిదో తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. పదో తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 12 నుంచి ఐదు రోజులపాటు సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన తరువాత తొలిసారి బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధాన పార్టీల నాయకులు వ్యవహారశైలి, వాడి, వేడి చర్చ జరిగే అవకాశముందని అంతా భావిస్తున్నారు. అసెంబ్లీకి ఎన్నికైన తరువాత గురువారం ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. నెల రోజులు కిందట నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పాల్గొనలేదు. సర్జరీ తరువాత కేసీఆర్ కోలుకోవడంతోపాటు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం కూడా చేసిన నేపథ్యంలో.. ఆయన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఇప్పటికే బిఆర్ఎస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వారు కూడా ఎదురుదాడి చేసేందుకు వివిధ అంశాలపై సిద్ధం అవుతున్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- ఉత్సవాలసా అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం





కరీంనగర్,ఫిబ్రవరి 3 : కరీంనగర్ పట్టణం టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని వెల్లడించారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్సవం నుంచి 21 నాటి శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఖచ్చితమైన ప్రోటోకాల్ ను పాటించాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ. 5 లక్షలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరింత పటిష్టంగా భారత నావికా దళం





- ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం
- లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

విశాఖపట్నం,ఫిబ్రవరి3 : భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు. సముద్ర దొంగల్ని, స్మగ్లింగ్‌కు పాల్పడే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని మరోసారి హెచ్చరించారు. ఈ విషయంపై భారత నేవీ ప్రతిజ్ఞ చేస్తోందన్నారు. ఇటీవల 80 మంది మత్స్యకారులను రక్షించామని ఐఎన్ఎస్ సంధాయక్ ను ప్రారంభించిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేశారు. వైజాగ్ నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌తో పాటు భారత నేవీ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.డ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు 'ఐఎన్ఎస్ సంధాయక్'ను రూపొందించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇవ్వడంతో కోల్‌కతాలోని గాడన్గరీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ సంస్థ తాజాగా జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ సంధాయక్ ను నిర్మించింది. 2019లో ఐఎన్ఎస్ సంధాయక్ నిర్మాణం పనులు చేపట్టగా.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించారు. క్రమంగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కొనసాగించి తక్కువ సమయానికే ప్రాజెక్టు కంప్లీట్ చేసింది బీఆర్ఎస్ఈ. ఐఎన్ఎస్ సంధాయక్ 3,800 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. దీని పొడవు 110 మీటర్ల పొడు కాగా.. దీనిపై హెలిపాడ్, సర్వే టెక్నికల్ ఈక్విప్‌మెంట్స్, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు.

## బాన్సువాడలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం

- యువకుడికి పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు



కామారెడ్డి,ఫిబ్రవరి3 : కామారెడ్డి జిల్లా, బాన్సువాడ పట్టణ తాడ్కోల్ హన్‌మాన్‌లాడ్జ్‌లో మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేశాడు ఓ యువకుడు.. అయితే, ఊహించని ఘటనతో షాక్ తిన్న బాలిక ఒక్కసారిగా కేకలు వేయడంతో.. చుట్టుపక్క ప్రజలు, స్థానికులు యువకుడికి పట్టుకొని పోలీసులకు అప్పగించారు.. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.. యితే, బాన్సువాడలోని లాడ్జిల్లో వ్యభిచార దంద జోరుగా నడు స్తున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని స్థాని కులు ఆరోపిస్తున్నారు.. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నా.. పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిప డుతున్నారు. అసలు లాడ్జిలోకి స్కూల్ విద్యార్థి అయిన మైనర్ బాలికను ఎలా అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..మొత్తంగా లాడ్జిలో బాలికతో ముువకుడిని చూసి కంగుతిన్నారు స్థానికులు.. ఇంత జరుగు తున్నా లాడ్జీల యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు.. గతంలో లాడ్జిలో ఓ పురుషుడు, స్త్రీలు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోగా.. పట్టుకుని పోలీసులకు అప్పచెప్పారు స్థానికులు.. తర్వాత కూడా లాడ్జిలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అప్పుడే కఠినంగా చర్యలు చేపడితే ఈ రోజు ఇలాంటి ఘటనలు జరిగేవి కాదని స్థానికులు అంటున్నారు. పోలీసులు లాడ్జిలపై చూసి చూడనట్లు వ్యవాహరిస్తున్నతీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కాగా, ఈ సిటీలో చూసినా.. ఓ పట్టణంలో చూసినా.. లాడ్జిలు విచ్చల విడిగా పుట్టుకొస్తున్నాయి.. బాలురు, బాలికలకు సైతం ఎలాంటి ఆంక్ష లు లేకుండా కొన్ని లాడ్జీలు అనుమతించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నా..చాలా లాడ్జీలు చూసిచూడనట్టుగా వ్యవహరిం చడ ఓంతో.. ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి ప్రజలు మండిపడుతున్నారు.

## బిఆర్ఎస్‌ను బొందపెట్టడం ఆ ఇద్దరితోనే కాలేదు

(మొదటిపేజీ తరువాయి)





ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పతయ్యేదని.. రాష్ట్రం వచ్చాక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నిర్మాణం చేసి పదేళ్లలో 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. దేశంలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను మాయ చేశారని పేర్కొన్నారు.అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. గత ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు 50వేల మెజారిటీ ఇచ్చారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలు చెప్పి ప్రజలను ఆగం చేసిందని, రైతు భరోసా రూ.15వేలు, సిలిండర్ రూ.500, మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మి ద్వారా రూ.లక్షతో పాటు తులం బంగారం, ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంటు, క్వింటాల్‌కు రూ.500 బోనస్, తదితర హామీలు ఇచ్చిందన్నారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇచ్చిన వాటిని అమలు చేయాలన్నారు. ఐదేళ్ల కాలంలో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదు పైసలు తేలేదని, కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి ఇచ్చే నిధులను తానే తెచ్చానని బండి సంజయ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలు రాగానే బండి సంజయ్‌కి గ్రామాలు గుర్తొస్తున్నాయని, ఐదేళ్లుగా ఎంపీగా ఉండి ప్రజా సమస్యలను గాలికొదిలేశారన్నారు. ఎంపీగా ఉండి బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలో ఒక్క నవోదయ పాఠశాల, ట్రిబుల్ ఐటీ తేలేక పోయాడన్నారు. తాను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా తెచ్చి కేంద్రం నుంచి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయించి కరీంనగనగర్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రోజూ కరంట్ ఆరుసార్లు పోతున్నదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు అన్నీ ఇన్నీ కాదని, ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్ల మీదకు ఈడ్చారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణ మాఫీ హామీ సంగతేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. తిట్ల పురాణం తప్ప మీరు చేసిందేమిటని నిలదీశారు. రైతులకు రుణ మాఫీ హామీ ఏమైందన్నారు. ఈ నెల నుంచే రూ.4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పారని అన్నారు. కానీ మన్యాన్ని విష జ్వరాల నుంచి కాపాడింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. అంతకుముందు హరీష్ రావు భద్రాచల రామయ్యను దర్శించుకున్నారు.

## విశాఖలో రాయలసీమ భూమాఫియా

### తహసిల్దార్ రమణయ్య హత్యే ఇందుకు నిదర్శనం

### రమణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన గంటా

విశాఖపట్టణం,ఫిబ్రవరి3 : విశాఖ నగరంలో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా.. చినగదిలి రూరల్ తహసీల్దార్ సనపల రమణయ్యను దారుణంగా హత్య చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, టీడీపీ నేతలు కెజిహెచ్ మార్చురీ వద్ద రమణయ్య బంధువులను పరామర్శించారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. రమణయ్య హత్య దారుణమని, నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు రాయలసీమలో చూసే భూమాఫియా.. ఇప్పుడు విశాఖలోకి వచ్చేసిందన్నారు. విశాఖకు విష సంస్కృతి తీసుకొచ్చారని, ఒక రెవిన్యూ అధికారికి ప్రాణ రక్షణ లేకపోవడం భాదకరమని అన్నారు. విశాఖలో ఒక ఎంపీ కుటుంబాన్ని 48 గంటలు చిత్రహింసలు పెడితే.. కనీసం సీఎం జగన్ ఒక్క సమీక్ష కూడా జరపలేదని.. అప్పుడే స్పందించి ఉంటే ఈ స్థితి వచ్చేది కాదని గంటా శ్రీనివాసరావు అన్నారు. హోం మంత్రి ఎక్కడో, డీజీపీ ఎక్కడో తెలియడం లేదని.. వారు విశాఖకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. విశాఖను పరిపాలన రాజధానిగా కాకుండా.. క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారన్నారు. ప్రభుత్వ పెద్దల హస్తం దీని వెనుక ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణ పౌరుడుకి అన్యాయం జరిగితే సీఎం స్పందించాలని, అటువంటిది మండల మేజిస్ట్రేట్ హత్యకు గురైతే ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పందన లేదని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాగా విశాఖలో ల్యాండ్ మాఫియా రెచ్చిపోయింది. చినగదిలి రూరల్ తహసీల్దార్ సనపల రమణయ్యను దారుణంగా హత్య చేశారు. కొమ్మది చరణ్ క్యాస్టల్‌లో ఈ ఘటన సంచలనం రేపింది.

# రాజీకాయాల్లో రాణించిన నటులు అరుదు

సినీపరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి..అధికారం చేపట్టి, ప్రజల్లో ప్రభావం చూపిన వారు చాలా తక్కువ మందే ఉన్నారు. తమిళనాట ఎంజి రామచంద్రన్ ఇలా ప్రజల మనిషిగా నిలబడ్డారు. తరవాత జయలలిత కూడా అదేకోవలో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. చిత్రపరిశ్రమ నుంచే వచ్చిన కరుణానిధి కూడా తమిళ నాట ప్రభావం చూపారు. ఉమ్మడి ఆంధ్రపద్రేశ్‌లో ఎన్టీ రామారావు కూడా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రపద్రేశ్‌లో చిరంజీవి కూడా ప్రజాప్రస్థానం పెట్టి తరవాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడాయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా జనసేనతో ఎపిలో దూసుకుపోతున్నారు. అయితే ప్రజల్లో విపరీతమైన ప్రభావం చూపగలిగిన వారు చాలా తక్కువమందే ఉన్నారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావడ మనేది కొత్తేమీ కాదు. ఎందుకంటే సినిమాలకు, రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక మంది నటులు రాజకీయరంగ ప్రవేశం చేసి, ప్రజాసేవ చేశారు. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వెండితెరను ఏలిన చాలామంది కథానాయకులు, తర్వాతి కాలంలో రాజకీయాల్లో నాయకు లుగా ఓ వెలుగు వెలిగారు. వారిలో కొందరు సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్తే, మరి కొందరు ఇతర పార్టీలలో చేరి రాణించారు. మన దేశంలో అత్యధికంగా తమిళనాడు రాజకీయాల్లోనే సినీ తారల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొత్త పార్టీ ప్రకటించ డంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. అన్నాదొరై, ఏంజీఆర్, జయలలిత, కరుణానిధి, నుంచి కమల్ హాసన్, విజయ్ వరకూ.. రాజకీయాల్లోకి వచ్చిన తమిళ నటులు కొందరే తమ ప్రభావం చూపారు. కంజీవరం నటరాజన్ అన్నాదురై.. స్వతంత్ర భారత దేశంలో కొన్ని తమిళ సినిమాల్లో హీరోగా నటించ డంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్‌గా కూడా వర్క్ చేశారు. పెరియార్ ఇ.వి.రామస్వామికి అనుయాయిగా పేరున్న ఆయన, ద్రవిడ కళగం పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ప్రత్యేక ద్రవిడ రాష్ట్ర ఉద్యమానికి, రాజకీయాలకు సినిమాలని వాడుకున్నారు. అయితే పెరియార్‌తో తలెత్తిన అభిప్రాయాభేదాల కారణంగా బయటకి వచ్చి, 1949లో 'ద్రవిడ మున్నేట్ర కళగం' (డిఎంకె) పార్టీని స్థాపించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అన్నాదొరై చరిత్రకెక్కారు. నడిగర్ తిలకం' శివాజీ గణేశన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. డీఎంకే పార్టీలో చేరిన శివాజీ.. అప్పట్లో తిరుపతి ఆలయాన్ని సందర్శించడంపై విమర్శలు రావడంతో బయటకు వచ్చి, తమిళ నేషనల్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ హయాంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1988-1989 కాలంలో సొంతంగా తమిళగ మున్నేట్ర మున్నాని అనే రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళ సినీ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తి మరుదూర్ గోపాలన్ రామచంద్రన్. 1953 వరకు కాంగ్రెస్‌లో ఉన్న ఎంజీఆర్, అన్నాదొరై స్ఫూర్తితో డీఎంకేలో చేరారు. అయితే కరుణానిధి డీఎంకే నాయకత్వ బాధ్యతలు చేపట్టి సీఎం అయిన తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంజీఆర్‌ను బహిష్కరించారు. ఆ తర్వాత అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం ఎఐడిఎంకె పార్టీని స్థాపించారు. 1977 - 1987 మధ్య కాలంలో రెండుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా చేసి, మరణించే వరకు ఆ పదవిలో ఉన్నారు. మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఎంజీఆర్ సతీమణి జానకి రామచంద్రన్ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎంజిఆర్ మరణం తరవాత సిఎం అయ్యారు. తరవాత ఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పురట్చి తలైవి జయలలిత తమిళ రాజకీయాల్లో పెను సంచలనమనే చెప్పాలి. అన్నాడీఎంకే కు ఏకైక నాయకురాలిగా ఎదిగారు. 1991 - 2016 మధ్య కాలంలో జయలలిత ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొన్నేళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన కెప్టెన్ విజయ్ కాంత్, 2005లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించారు. 2011 నుంచి 2016 వరకు ప్రతిపక్ష నేతగా కూడా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు కానీ, తన పార్టీని అధికారం లోకి తీసుకురాలేకపోయారు. విజయకాంత్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. సీనియర్ నటుడు శరత్ కుమార్ సైతం రాజకీయాల్లో ప్రవేశించారు. 2007లో తమిళనాడులో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి అనే సొంత పార్టీని స్థాపించాడు. రాజకీయవేత్త కె. కామరాజ్ విలువలను పాటిస్తామని ప్రకటించుకున్నాడు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న విశ్వ నటుడు కమల్ హాసన్.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. సీనియర్ నటి ఖుష్బు గత 14 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాల్లో ఉన్నారు. 2010లో డీఎంకేలో పార్టీలో చేరి, నాలుగేళ్లలోనే కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు. ఆ తర్వాత 2020లో బీజేపీలో చేరి, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

# సినీ సంగీత సామ్రాజ్య మకుట రహిత "చక్రవర్తి"

## ఫిబ్రవరి 3...చక్రవర్తి వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

తెలుగు చలన చిత్ర రంగంలో విడదీయరాని బంధం అనుబంధం కలిగి ఉన్న బహుముఖ ప్రజ్ఞాశాలి సంగీత దర్శకులు చక్రవర్తి. 950కి పైగా చలన చిత్రాలకు సంగీతాన్ని అందించిన చక్రవర్తి తెలుగు చలన చిత్ర రంగములో ప్రముఖ స్వరకర్తగా, 1971 నుంచి 1989 వరకు రంగములో మకుటంలేని మహారాజుగా వెలిగారు.చక్రవర్తి గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, పొన్నెకల్లులో 1936 సెప్టెంబరు 8వ తేదీన జన్మించిన చక్రవర్తి అసలు పేరు కొమ్మినేని అప్పారావు.అయన తల్లిదండ్రులు సంగీత జ్ఞాన సంపన్నులు. అలా ఆయనకు సంగీతంపై ఆసక్తికి నేపథ్యం ఉంది. కుమారుని ఉత్సాహంచూసి తండ్రి గుంటూరులో ఉన్న మహావాది వెంకటప్పయ్య శాస్త్రి దగ్గర సంగీతం నేర్పించారు. ఒక పక్క చదువు, మరో పక్క సంగీతాభ్యాసం నిరాటంకం గానే సాగాయి. అయన ఉత్సాహం దాచుకోలేక వినోద్ ఆర్కెస్ట్రా అనే బృందాన్ని ఏర్పాటు చేసి పాటలు, పద్యాలు పాడుతూ ప్రదర్శనలు ఇచ్చేవారు. విజయవాడ ఆల్ ఇండియా రేడియోలో 1954-58ల మధ్య కె.అప్పారావు కంఠం పాటలతో ప్రతిధ్వనించేది. నాటి శ్రోతలకి అతని కంఠం బాగా సుపరి చితమే.



అప్పారావు మద్రాసు వచ్చి హెచ్.ఎమ్.వి. వారికి గ్రామఫోను పాటలు పాడటం ప్రారంభించారు. ఒక రికార్డింగులో సంగీత దర్శకులు రాజన్, నాగేంద్రలు అవకాశం ఇప్పించి పాడించారు. బి.విఠలాచార్య ఆపారావుతో తన సినిమా జయ విజయ (1959)లో ఆడాలి ... పెళ్ళాడాలి అనే పాటను పాడించారు. ఆ పాటను చిత్రంలో హాస్యనటుడు బాలకృష్ణ పాడతాడు. ఇదే అప్పారావు సినిమాలలో పాడిన మొదటి పాట.గాయకుడిగా కెరీర్ ప్రారంభించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. డబ్బింగ్ ఆర్టిస్టుగానూ 500 చిత్రాలకు గాత్రం అందించాడు. నటుడిగా తేనెటీగ, రాజా తదితర చిత్రాల్లో కనిపించారు. డైలీ సీరియల్స్‌లోనూ ఉదాత్తమైన పాత్రలు పోషించారు. కొన్ని చిత్రాలకు పాటలూ రాశారు. ఫలోమా అనే మలయాళ చిత్రం హిందీ డబ్బింగుకి వచ్చింది, దానికి అప్పారావుని సంగీత దర్శకునిగా తీసుకున్నారు. టైటిల్స్‌లో అన్నీ హిందీ పేర్లే ఉన్నాయి, వాటి మధ్య అప్పారావు అనే తెలుగు పేరు ఎందుకని సినిమావారు అతనుకు చెప్పి "చక్రవర్తి"గా వేశారు. అలా చక్రవర్తి అయి పోయారు.

ఆ కాలంలో అనువాద చిత్రాలు ఎక్కువగా ఉండేవి, అందులో అప్పారావుకి అవాకాశాలు వచ్చాయి. నాటకాలలో అనుభవం ఉండడం చేత ఆయన సంభాషణలను బాగా చెప్ప గలిగారు. ఇలా అప్పారావు పాటలు పాడడంతో పాటు అనువాద చిత్రాలలో పాత్రలకు గాత్రం అందించటం మొదలు పెట్టారు. కంఠం, చెప్పే విధానం బాగా ఉండడంతో హీరో పాత్రలకు గొంతు దానం చేసే స్థాయికి ఎదిగారు. అలా ఎం.జి.రామచంద్రన్, జయ శంకర్, జెమిని గణేశన్ లకు గాత్రం అందించారు. హాస్యనటులైన నగేష్, కులదైవం రాజగోపాల్ లకూ డబ్బింగ్ చెప్పారు. ముఖ్యంగా నగేష్ కు బాగా డబ్బింగు చెప్పేవారు. అప్పారావు సినిమాలలో 200లకు పైగా పాటలు పాడాతు. కొన్ని కలిసి పాడినవి ఐతే, కొన్ని యుగళ గీతాలు. పరమానందయ్య శిష్యుల కథ (1966)లో ఘంటసాలతో "పరమగురుడు చెప్పిన వాడు పెద్దమనిషి కాదురా" అనే పాటను పాడారు. బంగారు సంకెళ్ళు (1968)లో రాజబాబుకి "తౌలగండెహే" అనే తాగుడు పాటని పాడారు. నిలువు దోపిడి (1968)లో ఎన్.టి.రామారావుకు ఒక పద్యం చదివినప్పుడు, నాగార్జున పద్యాలు, శ్లోకాలు చదివినప్పుడు అందరూ మెచ్చుకున్నారు. దర్శకుడు సి.ఎస్.రావు దగ్గర సహాయ దర్శకుడిగా చేరి నిలువు దోపిడి, మళ్ళీపెళ్ళి, కంచుకోట, పెత్తందార్లు సినిమాలకు పని చేశారు. అయితే తమకు ఇష్టమైన సంగీతాన్ని విడిచి పెట్టక పాటలూ పాడేవాడు. శారద చిత్రంతో సినీ రంగంలో స్థిరపడ్డారు. అక్కినేని నాగేశ్వరరావుతో ప్రేమాభిషేకం, ఎన్.టి.రామారావుతో కొండవీటి సింహం వంటి విజయ వంతమైన చిత్రాలకు సంగీత దర్శకులుగా వ్యవహరించి 850కు పైగా తెలుగు చిత్రాలకు సంగీతాన్ని అందిచారు. చక్రవర్తి కొన్ని చిత్రాలలో కూడా నటించారు. చివరి సారిగా నిన్నే ప్రేమిస్తా చిత్రంలో సౌందర్య నాన్నగారిగా నటించారు.

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల సినిమాలన్నీ కలుపుకుంటే -959 చిత్రాలు. ఆయన 'ట్రాక్' రికార్డు గురించి చెప్పకోవాలంటే - కన్నడ (60), తమిళం (4), మలయాళం (1) -ఒకే ఏడాదిలో 69 చిత్రాలకు సంగీతాన్ని అందించిన పాటల చక్రవర్తి అయన. అప్పారావు సినిమాల్లో 200లకు పైగా పాటలు పాడారు. తెలుగులో సంగీత దర్శకుడిగా 'మూగప్రేమ'తో కెరీర్ ప్రారంభించిన చక్రవర్తి -1997లో 'పెళ్లామా మజాకా' వరకూ సుస్వరాలు అందిస్తూనే ఉన్నారు.అమ్మోరు చిత్రానికి చివరి సారిగా సంగీతాన్ని అందించిన చక్రవర్తి 2002 ఫిబ్రవరి 3న కన్ను మూశారు. ఆస్కార్ అవార్డు పొందిన ఏ.ఆర్.రెహమాన్ చక్రవర్తి శిష్యుడు కావడం విశేషం.

# ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు



- ఇడి విచారణలపై విపక్ష నేతల ఆందోళన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 : రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడం లేదు. ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు ఏడు గంటలకు పైగా ప్రశ్నించి, అరెస్ట్ చేయడం బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవడం దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి వీరిని లక్ష్యంగా చేసుకుంది. బీహార్లో మహాకూటమి ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగి బిజెపి పంచన చేరిన మరుసటి రోజే ఇడి విచారణ ప్రక్రియ ప్రారంభం కావడం గమనార్హం. సిబిఐ నమోదు చేసిన కేసు ఆధారంగా తేజస్వీ తండ్రి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కూడా ఇటీవలే ఇడి నోటీసులు జారీ చేసింది. బిజెపి, ఆర్‌ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి లాలూ సాగిస్తున్న పోరాటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు ఇడి దాడులను అడ్డుకోవడంతో పాటు, ఆ సంస్థ సిబ్బందిపై కేసులు నమోదు చేశాయి. తాజాగా జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఇడి అధికారులు తన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారంటూ కేసు దాఖలు చేశారు. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దీనిపై ఉమ్మడిగా పోరాడాల్సి ఉందని సిపిఎం నేత సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఆధారాలు ఇవ్వాలి

### ఆధారాలు బయటపెట్టాలని బిజెపి ఫిర్యాదు


### సిఎం కేజ్రీవాల్ నివాసానికి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు

### ఆప్‌ను టార్గెట్ చేశారని ఆరోపిస్తున్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 : ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెళ్లారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. అందుకు ఆధారాలు ఇవ్వాలని సీఎంను పోలీసులు కోరనున్నారు. ఈ మేరకు స్వయంగా సీఎంకు నోటీసులు అందజేసేందుకు కేజ్రీవాల్ అధికారిక నివాసానికి శనివారం ఉదయం చేరుకున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురి చేస్తోందంటూ కేజ్రీవాల్ ఇటీవలే సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఏడుగురు ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చెప్పున ఆఫర్ చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై బీజేపీ నేతలు జనవరి 30వ తేదీన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో ఆధారాలు ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసుల బృందం శుక్రవారం రాత్రి సీఎం నివాసానికి వెళ్లింది. సుమారు గంటపాటు వేచి చూసి.. చివరికి నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు వెనుదిరిగారు. నోటీసులు తీసుకునేందుకు కేజ్రీవాల్ నిరాకరించారని పోలీసులు తెలిపారు. అయితే, నోటీసులు తీసుకునేందుకు ఆప్ అధినేత సిద్ధంగా ఉన్నా ఇవ్వకుండా వెళ్లిపోయారని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీఎంతో పాటు మంత్రి అతిషి ఇంటికి కూడా పోలీసులు వెళ్లారు. మంత్రి అతిషి మాత్రం అందుబాటులో లేరని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మరోసారి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ బృందం సీఎం నివాసానికి వెళ్లింది. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని బెజెపి టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో కేంద్ర ప్రభుత్వం ఆప్ మంత్రులైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాను అరెస్టు చేసి జైలులో ఉంచింది. ఇప్పుడు ఆ రాష్ట్ర సిఎంనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇడి ద్వారా సమన్లు జారీ చేస్తోంది. మద్యం కుంభకోణం కేసులో పలుసార్లు కేజ్రీవాల్‌కి ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇడి విచారణకు హాజరయ్యేం దుకు కేజ్రీవాల్ నిరాకరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మరోవైపు శనివారం ఉదయం ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన పోలీసుల బృందం కేజ్రీవాల్ ఇంటికెళ్లింది. ఇటీవల ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనేందుకు ప్రయత్నిస్తుందని కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. ఈ ఆరోపణలపై క్రైమ్ బ్రాంచ్ బృందాలు నోటీసులివ్వడానికి శుక్రవారం ఢిల్లీ సిఎం, ఆప్ మంత్రి అతిషి ఇళ్లకు కూడా వెళ్లాయి. అయితే కేజ్రీవాల్ ఇంటి అధికారులు ఈ నోటీసును స్వీకరించడానికి నిరాకరించారు. అతిషి మాత్రం క్రైమ్ బ్రాంచ్ బృందాలు ఇంటికి వెళ్లే సమయానికి ఆమె ఇంట్లో లేరని మీడియా పేర్కొంది. అయితే ఈ నోటీసును కేజ్రీవాల్‌కు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు క్రైమ్ బ్రాంచ్ భావిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కాగా, కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనడానికి చూస్తోందని విమర్శించిన తర్వాత ఆయన వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. 'కేజ్రీవాల్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కేజ్రీవాల్ అబద్ధం వెనుక ఉన్న నిజం ఇప్పుడు బట్టబయలు కానుది. అతను అబద్ధం చెప్పలేడు. విచారణ నుండి తప్పించుకోలేడు' అని ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని.. ఆయన నిరాధారమైన ఆరోపణలు చేశారని సచ్‌దేవా అన్నారు. ఆప్ నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారని ఢిల్లీకి చెందిన బిజెపి నేతలు ఆ రాష్ట్ర పోలీస్ కమిషనర్ సంజరు అరోరాకు ఫిర్యాదు కూడా చేశారు. బిజెపిలో చేరేందుకు..తమ ప్రభుత్వా న్ని పడగొట్టేందుకు ఆప్‌కు చెందిన ఏడుగురి ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చొప్పున బిజెపి ఆఫర్ చేసిందని గతవారం కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎలక్షన్స్ సమయంలో బిజెపి 'ఆపరేషన్ లోటస్ 2.0' ప్రారంభించిందని ఆ రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి ఆతిషి విమర్శించారు. గతేడాది కూడా ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు బిజెపి యత్నించింది. కానీ ఆ ప్రయత్నాలు విఫలయ్యాయని అతిషి నొక్కి చెప్పారు.

# అభ్యర్థుల మార్పే మంత్రగా జాబితా

### నెల్లూరులో మైనార్టీకి సీటు దక్కడంపై సంబ రాలు



నెల్లూరు,ఫిబ్రవరి3 : వై నాట్ 175..ఈ టార్గెట్ పై గురి పెట్టిన వైసీపీ హైకమాండ్ మార్పే మంత్రంగా అభ్యర్థుల ఎంపికలో తన మార్క్ చాటుకుంటోంది. ఇప్పటికే ఐదు జాబితాలు విడుదల వైసీపీ .. తాజాగా ఆరో జాబితాను ప్రకటించింది. ఆరో జాబితాలో నాలుగు లోక్‌సభ.. 6 అసెంబ్లీ మొత్తంగా పది సెగ్మెంట్లకు కొత్త ఇంచార్జ్‌లను నియమించారు వైఎస్ జగన్.. సామాజిక సమీకరణాలు.. స్థానిక పరిస్థితులు..ఇవే కొలమానంగా..గెలుపేలక్ష్యంగా మార్పులుచేర్పులు చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేర్పులు చేసినట్లు నేతలు పేర్కొంటున్నారు. అయితే, ఎంతో ఆసక్తికరంగా మారిన నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌ను నియమించింది. నెల్లూరు సిటీ నుంచి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీ స్థానానికి బదిలీ చేసింది. ఖలీల్‌ను నెల్లూరు ఇన్‌ఛార్జ్‌గా నియమించడంతో కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. వైసీపీ ప్రకటించిన ఆరో జాబితాలో స్థానం దక్కించుకున్న నేతలు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. తిరుపతి జిల్లా జీడి నెల్లూరు అసెంబ్లీ సమన్వయకర్తగా తన పేరు ప్రకటించడంపై డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధన్యవాదాలు చెప్పారు. తన ఊపిరి ఉన్నంతవరకు జగన్‌తోనే ఉంటానని మరోసారి తేల్చిచెప్పారు. అన్ని మండలాల నేతలను సమన్వయం చేసి భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తంచేశారు. వైసీపీ ప్రకటించిన ఆరో జాబితాలో చోటు దక్కడంపై రాజమండ్రిలో సంబరాలు మిన్నంటాయి. ఎంపీ కార్యాలయంలో అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, స్థానిక ఎంపీ భరత్ నేతలు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. తనపై సీఎం జగన్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా భారీ మెజారిటీతో గెలిచి బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.

# అన్యమతస్థులకు ఎలా ప్రవేశం కల్పిస్తారు

## టిటిడి ఇవో తీరుపై మండిపడ్డ భానుప్రకాశ్

తిరుమల,ఫిబ్రవరి3 : అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ ఈవోపై ఫైర్ అయ్యారు. అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామని ఈవో ధర్మారెడ్డి ప్రకటించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అన్యమతస్థుల సేవలను వినియోగించుకుంటామని ధర్మారెడ్డి ఏ హోదాలో ప్రకటిస్తారని ప్రశ్నించారు. టీటీడీ ఈవో అయితే ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటారా అని నిలదీశారు. అన్యమతస్థుల సేవలు టీటీడీకి అవసరం లేదన్నారు. ధర్మారెడ్డి తన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే టీటీడీలో అనేక మంది అన్యమతస్థులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. స్వామి వారికి మొక్కని వారు టీటీడీలో విధులు నిర్వర్తిస్తూ జీతాలు తీసుకుంటున్నారన్నారు. టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్థ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని భానుప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

prajamantalu daily pages (04-02-24)F times of vartha mani (13-2).qxd 2/3/2024 10:52 PM Page 4



## ఏండ్లు గడుస్తున్నా కనీస సదుపాయాలు కరువు

**భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి**

**బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మొత్కూరి శ్రీనివాస్ గౌడ్**



**ఇల్లందకుంట ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** అపర భద్రాద్రి గా పేరు గాంచిన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఇల్లందకుంట దేవాలయం సమీపంలో తగు చర్యలు చేపట్టాలని వచ్చే ఏప్రిల్ నెలలో స్వామి వారి కల్యాణ ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో 3 నెలల పాటు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అయన పేర్కొన్నారు. అలాగే ఇల్లందకుంట మీదుగా వివిధ మండల మరియు జిల్లా లకు నిత్యం రాక పోకలు సాగిస్తుంటరని ఎప్పుడూ చుసిన రహదారి రద్దీ గా ఉండటమే కాకుండా యాక్సిడెంట్లు జరుగుతున్నాయని. రహదారి పై స్పీడు బ్రేకర్లు లేకపోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయి తెలిపారు. అలాగే ప్రయాణికులకు బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తక్షణమే అధికారులను డిమాండ్ చేశారు.

## గుడ్ మార్నింగ్ కోరుట్ల

**3వ వార్డు మాదాపూర్ కాలనీలో పర్యటించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**కోరుట్ల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):**



కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని మూడవ వార్డుకు సంబంధించి మాదాపూర్ కాలనీలో పర్యటించడం జరిగినది ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు ఎమ్మెల్యే కి పలు రకాల సమస్యలు వివరించడం జరిగినది దానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ప్రతి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, అలాగే టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్,మూడో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ నాయకులు పొట్ట సురేందర్ భూపెల్లి నాగేష్ ఫహద్ షేక్ అజార్ కాలనీవాసులు ఆరే లక్ష్మణ్ గోవర్ధన్ సత్యనారాయణ బింగి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పోలస్తీశ్వర ఆలయ చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**కొండగట్టు ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):**



పోలాస పౌలేస్తేశ్వర స్వామీ ఆలయ చైర్మెన్ కొండల్ రావు అన్న వేణుగోపాల్ రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కొండగట్టు బృందావన్ రిసార్ట్స్ లో కలిసి పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఆలయ డైరక్టర్ లు రంగు రాజయ్య,షేర్ల మహేష్, తదితరులు ఉన్నారు.

## సుల్తానాబాద్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పై నెగ్గిన అవిశ్వాసం

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసం ఈరోజు నెగ్గింది. మొత్తం 15 మంది కౌన్సిలర్లలో, చైర్ పర్సన్ ముత్యం సునీత పై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 12 మంది కౌన్సిలర్లు ఓటేశారు. ఓటు వేసిన వారిలో 5 మంది కాంగ్రెస్, 7 గురు బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. వాస్తవానికి 15 మంది కౌన్సిలర్లలో 5 గురు కాంగ్రెస్, 9 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందినవారు ఉండగా ఏడుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేసి చైర్మన్ ను గద్దె దింపారు.



**వేములవాడలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

# రాష్ట్ర సచివాలయానికి చేరిన "బుగ్గారం పంచాయతీ"

**విచారణ నివేదికలు పంపిన విజిలెన్స్ అధికారులు**

**స. హ. చట్టం దరఖాస్తులతో బహిర్గతం**



**బుగ్గారం ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం, ఇతర అవినీతి అక్రమాల చిట్టా తెలంగాణ రాష్ట్ర సెక్రటరియేట్ కు చేరింది. విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పిర్యాదు దారుడైన చుక్క గంగారెడ్డి కి రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపిన లేఖ శనివారం అందింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగం, ఇతర అవినీతి అక్రమాల పై గంగారెడ్డి చేసిన పిర్యాదులతో విచారణ చేపట్టి నివేదికలు తయారు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెక్రటరియేట్ కు పంపించామని ఆ లేఖలో విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు 2022 నవంబర్ 15న చుక్క గంగారెడ్డి రెండు వేర్వేరు పిర్యాదులు చేసారు. ఆ తర్వాత మరోసారి కూడా పిర్యాదులు చేశారు. అట్టి పిర్యాదులపై చేపట్టిన చర్యల వివరాలు తెలుపాలని సమాచార హక్కు చట్టం -2005 ననుసరించి చుక్క గంగారెడ్డి పలు దరఖాస్తులు, అప్పీల్లు కూడా చేశారు. అట్టి స. హ. చట్టం దరఖాస్తులు, అప్పీళ్లకు స్పందించిన విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ కార్యాలయ అప్పిలేట్ అధికారి 2024 జనవరి 24వ తేదీతో ఓ లేఖ జారీ చేస్తూ, చుక్క గంగారెడ్డి కి ఇట్టి సమాచారం రిజిష్టర్ పోస్ట్ ద్వారా చేరవేశారు. భారత దేశ ప్రజలకు వజ్రాయుధం లాంటి సమాచార హక్కు చట్టంతో దరఖాస్తులు, అప్పీల్లు చేయడం వల్లనే ఈ విషయం బయటికి వచ్చినట్లు పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి వివరించారు. ఈ విలేఖరుల సమావేశంలో బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెద్దనవేని రాజేందర్, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటి చైర్మన్ చుక్క గంగారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, పెద్దనవేని శంకర్, జాబు లచ్చయ్య, ఎర్రం దుబ్బయ్య, ఏలేశ్వరం గౌరి శంకర్, నగునూరి లింగన్న తదతరులు పాల్గొన్నారు.

## సమాజ సేవతోనే ఆత్మ సంతృప్తి

**వీజువల్లీ ఛాలెంజెడ్ స్టూడెంట్స్ కు డేలీ నీడ్స్ పంపిణీ**



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** సొంత లాభం కొంత మానుకొని, పరులకు సేవ చేయడంలో ఉన్న తృప్తి మరేదాంట్లో లేదని పలువురు వక్తులు పేర్కొన్నారు. శనివారం భోలక్ పూర్ లోని దేవనార్ జూనియర్, డిగ్రీ వీజువల్లీ ఛాలెంజెడ్ కాలేజీలో ఎంబీఆర్ సంస్థల చైర్మన్ మామిడి బాల్ రెడ్డి అల్పాహార విందుతో పాటు నిత్యవసరాల వస్తువులను అందచేశారు. ఓ స్వచ్చంద సంస్థకు నాలుగు బస్తాల బియ్యాన్ని విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో కాలేజీ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

**చిలకలగూడ ట్రాఫిక్ స్టేషన్ ఎస్.హెచ్.వో. శ్రీనివాసులు**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 03 ( ప్రజామంటలు):**




జాతీయ రహదారి భద్రతా మాసంలో భాగంగా చిలకలగూడ ట్రాఫిక్ పోలీసులు శనివారం పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవెర్నెస్ కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ , సెల్ఫోన్ తో డ్రైవింగ్ చేయవద్దన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను తప్పకుండా పాటించాలని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాసులు స్టూడెంట్స్కు సూచించారు. అతివేగం కారణంగా విలువైన జీవితాన్ని కోల్పోవద్దన్నారు. అనంతరం ఫుట్ పాత్, పాదచారులు అంశంపై ఎస్పీ కాలేజీ ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫుట్ పాత్ ఆక్రమణాలపై హ్యాకర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సీహెచ్. శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఎన్. హేమలత, ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ బాబు, బీ.రాజశేఖర్, రాహుల్, రమేశ్, రాజేశ్వర్, సెక్టార్ ఎస్.ఐ డి.కరుణాకర్, అనిల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకేవిఆర్ కళాశాలలో ఫేర్వెల్ హంగామా

**ముఖ్యఅతిథిగా హాజరైన బ్యాంక్ జనరల్ మార్పాటి రాంరెడ్డి**







**భీమదేవరపల్లి ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** ములుకనూరు లోని ఏకెవిఆర్ జూనియర్ డిగ్రీ కళాశాలలో "ఫేర్వెల్ పార్టీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ మార్పాటి రామ్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముల్కనూర్ డెయిరీ, ముల్కనూర్ రైస్ కి మార్కెట్ లో ఎంత మంచి పేరుందో ఏకెవిఆర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, తదనంతరం ఇలాంటి కార్యక్రమాలు పిల్లల మానసిక, ఉల్లాసానికి, ప్రశాంతతకు తోడ్పడతాయు, రానున్నవి వార్షిక పరీక్షలు కాబట్టి అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచిపేరు తెచ్చుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన పట్టణ మెప్మా, ఆర్పి ఉద్యోగస్తులు

**జగిత్యాల ఫిబ్రవరి 03(ప్రజామంటలు)**



ఇందిరా భవన్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, ఆర్ పి ఉద్యోగస్తులకు 2023 జూన్ నుండి సెప్టెంబర్ వరకు నాలుగు వేల చొప్పున 2023 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ అంశాన్ని ప్రభుత్వం చర్చిస్తానని పెండింగ్ లో ఉన్న బకాయిలు ఇప్పించేలా కృషి చేస్తాననీ తెలిపారు.

## ఓబీసి సాధనకై భారీగా తరలి వెళ్ళిన ఆరెకుల బందువులు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):**



హైదరాబాదులో జరిగిన ఓబీసీ సన్నాహక సమావేశానికి ఎల్కతుర్తి మండలం నుండి భారీగా తరలి వెళ్తున్న ఆరె కులబంధువులు. ఆరే సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుకినే సుధాకర్,జిల్లా కార్యదర్శి హింగే భాస్కర్, అంబీరు శ్రీనివాస్, ,ప్రధాన కార్యదర్శి హింగే రవీందర్, మండల అ్యక్షుడు కుడితాడి రాజు,సుకినే సంతజి, కుడితడి చిరంజీవి, ఆయా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో సన్నాహక సమావేశకు వెళ్ళడం జరిగింది, వారు మాట్లాడుతూ ఓబీసీ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల ఆరెకుల విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుంది.కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒకరు బయలుదేరి భావితరాల భవిష్యత్తు కోసం పోరాడతం అని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ అధ్యక్షులు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ సింగ్‌ను పరామర్శించిన దొమ్మాటి సాంబయ్య

**వేలేరు ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):**



హన్మకొండ జిల్లా వేలేరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురవాత్ లక్ష్మణ్ నాయక్ తల్లి మురావాత్ వీరమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి దొమ్మటి సాంబయ్య ప్రమర్శించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు రాపోలు రామ్మూర్తి, పాడి ప్రతాప్ రెడ్డి, మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె వాసుదేవా రెడ్డి, పీసర బత్తుల రాజయ్య మాజీ వార్డ్ మెంబెర్, శ్రీపతి రమేష్, సూత్రపు కనకరాజయ్య, జీనుకాల రాములు, కూరపాటి శంకర్, కమ్మకొని ప్రభాకర్, వంగ రాజు కుమార్, షోడాషపల్లి గ్రామ ఎస్ స్సి సెల్ అధ్యక్షులుమ్యాక జానేష్, షోడాష్పల్లి గ్రామ ప్రధాన మ్యాక మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోకి రాజయ్య వద్దు

**నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు**

**వేలేరు ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో కాంగ్రెస్ పార్టీని నాశనం చేసింది రాజయ్యేనని, బిఆర్ఎస్ పార్టీలో చెల్లని రాజయ్య కాంగ్రెస్ పార్టీలో ఎలా చెల్లుతాడని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరుతానని లీకులిస్తున్న రాజయ్య మాటలను ఖండిస్తున్నామని అన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, బిసి బంధుల పేరిట కోట్ల రూపాయలు కమిషన్లు తీసుకున్న చరిత్ర రాజయ్యదని ఎద్దేవా చేశారు. లబ్ధిదారులు నిలదీస్తారనే భయంతో అధికార పార్టీ వైపు చూస్తున్నాడు. జైలుకు పంపుతారనే భయంతోనే మంత్రి పొంగులేటిని కలిశాడని అన్నారు.



prajamantalu daily pages (04-02-24)F times of vartha mas (13-2).qxd 2/3/2024 10:52 PM Page 5



# పోకల పలుకులు మూగబోయాయి

**చిరస్మరణీయుడు లయన్ పోకల చందర్**

**లయన్స్ మాజీ గవర్నర్ చందర్ సంస్మరణ సభలో వక్తల నివాళి**

**లయన్స్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు**

హనుమకొండ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



లయన్స్ అంతర్జాతీయ సేవా సామ్రాజ్యంలో పూర్వ జిల్లా గవర్నర్‌గా తెలుగు రాష్ట్రాలలో సుపరిచితులైన హన్మకొండ లయన్స్ క్లబ్ చార్టర్ కార్యదర్శి, దివంగత నాయకుడు పోకల చందర్ దైహికంగా మన మధ్య లేకున్నా ఆయన చిరస్మరణీయుడని వక్తలు కొనియాడారు. జనవరి 24 న మృతి చెందిన పోకల చందర్ (74) సంస్మరణ సభ హన్మకొండ లయన్స్ భవన్ లో శనివారం జరిగింది. జిల్లా 320 ఎఫ్, లయన్స్ క్లబ్ అఫ్ హనుమకొండ సంయుక్తముగా నిర్వహించిన ఈ సంతాప సమావేశంలో జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోకల చందర్ సేవలను చిరకాలం గుర్తుంచుకునే విధంగా ప్రతి సంవత్సరం ఆయన పేరుతో ఒక ప్రత్యేక అవార్డు బహూకరించే సాంప్రదాయం ఈ సంవత్సరం నుండే ప్రారంభిస్తామని ప్రకటించారు. సభ ఎలాంటిది అయిన పది క్షణాల్లో తన వాక్చాతుర్యంతో, కవితా చతుర్యాతతో తన వైపు తిప్పుకునే గొంతుక మూగబోయిందని అన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పేరుతో పలకరించే చిరునవ్వు దూరం అయిందని, లయనిజంలో ఎలాంటి సమస్య వచ్చిన తన బుద్ధి కుశలతతో సమస్య తీర్చే చాణక్యున్ని లయనిజం కోల్పోయిందన్నారు. మన లయన్స్ 320 ఎఫ్ జిల్లా ఒక పెద్ద దిక్కుని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయమే లయన్స్ వాట్సఅప్ గ్రూపులలో శుభోదయం చెప్పే పోకల పలుకులు మూగబోయాయని అన్నారు.

తొలుత ప్రసంగించిన హన్మకొండ క్లబ్ కు చెందిన మల్టిపుల్ కౌన్సిల్ మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ వంగాల గోపాలరెడ్డి గత 40 సంవత్సరాలనుండి తనకు చందర్ అత్యంత ఆప్తుడు అని, పోకల చందర్ మర ణం మా క్లబ్ కు తీరని లోటన్నారు. తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, ఉప జిల్లా గవర్నర్ లు కుందూరు వెంకట్ రెడ్డి, డా చంద్రశేఖర్ ఆర్యతో పాటు సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ అందరివాడుగా ప్రఖ్యాతి గాంచిన చందర్ లయన్స్, ఆవొపా, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థలలో ఉన్నత పదవీబాధ్యతలు నిర్వహించిన అనుభవశాలి అని కొనియాడారు. కొంతమంది వక్తలు మాట్లాడుతూనే, కన్నీటి పర్యంతమయ్యారు. వేదిక ఏదైనా చందర్ మాట్లాడితే చప్పట్ల మోత మోగడం అనివార్యమయ్యేదని గుర్తుచేశారు. ఈ సంతాప సమావేశంలో పూర్వ జిల్లా గవర్నర్ లు ముచ్చ రాజిరెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహ రావు, పొట్లపల్లి శ్రీనివాస రావు, కే.సి. జాన్ బన్నీ, లయన్స్ క్యాబినెట్ సభ్యులు సి. ఎచ్. వెంకట రమణా రెడ్డి, కటంగూరు రాంగోపాల్ రెడ్డి, రేవూరి రమణా రెడ్డి, ప్రొ. ఎస్. ఎం. రెడ్డి, నల్ల రాజి రెడ్డి, ప్రొ రంగా రెడ్డి, ప్రొ. రమణయ్య, లింగమూర్తి, డా. సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సర్ఫరారుద్దీన్, వినోద్ ఆనంద్, బాబు, నరహరి సుధాకర్ రెడ్డి, బిల్లా సులోచన, త్రివేణి రెడ్డి, కె రాజమౌళి, మార్కల యాది రెడ్డి, కానుగంటి సుభాష్, వేలూరి శారద, పద్మజా రావు, పెండం వేణుమాధవ్, కీ.శే. పోకల చందర్ కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.



జగిత్యాల అర్బన్ మం. తిప్పన్నపేట గ్రామంలో పర్యటించి 3 కిలో మీటర్ల వరకు రోడ్డు మరమ్మతుల పనులకు అంచనా వ్యయం రూపొందించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఆయన వెంట గ్రామ నాయకులు, యువకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

**లాల్ కృష్ణా అద్వానీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసిన బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల బిజేపి నియోజవర్గ ఇంఛార్జి డా. బోగ శ్రావణి ప్రవీణ్. భారతరత్న ప్రకటనతో అద్వానీకి సముచిత గౌరవం అన్నారు.**



## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

బీర్పూర్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బీర్ పుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బీర్ పూర్ గ్రామంలో పోలీస్ కళా బృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణ పై అవగాహణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్సై గౌతం పవార్ మాట్లాడుతూ... నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. యూత్ చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగదలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గౌతం పవార్ , గ్రామ సర్పంచ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

కొండగట్టు ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):





కాంగ్రెస్ పార్టీ 50 రోజుల పాలనలో 50 రకాల వేషాలు వేసిందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శనివారం మల్యాల మం: కొండగట్టు అంజన్న ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసారు. మల్లారెడ్డి మాట్లాడుతూ%ొా%. ఆర్ తోనే రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధి చెందాయి.ఎన్నో ప్రభుత్వాలు మారిన కొండగట్టు అంజన్నను ఎవరు పట్టించుకోలేదు.కొండగట్టు అభివృద్ధికి 500 కోట్లు ప్రకటించిన గత బీఅర్ఎస్ ప్రభుత్వము రతదేశంలోనే అతిపెద్ద అంజన్న గుడి కొండగట్టు ఆలయంవచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 16 సీట్లు గెలవాలని కొండగట్టు అంజన్నకు మొక్కుకున్నా అన్నారు.కాంగ్రెస్ పాలన ఉన్న ఒకటే లేకున్నా ఒకటే56 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ తెలంగాణను పరిపాలించిందన్నారు.. ఎప్పుడు కూడా రాష్ట్రానికి న్యాయం చేయలేదు.కాంగ్రెస్ పార్టీ 50 రోజుల పాలనలో 50 రకాల వేషాలు వేసిందన్నారు.

## సమావేశాలకు హాజరుకాని ఉపాధ్యాయులు నోటీసులు వెనకకు తీసుకోవాలి

జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కాని 181 మంది ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని శనివారం జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం చేసిన పి ఆర్ టి యుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ జనవరి మాసంలో జగిత్యాల జిల్లాలో నిర్వహంచిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు గైర్హాజరైన 181 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఖండిస్తుందన్నారు. షోకాజ్ నోటీస్ జారీచేసిన 181 మంది ఉపాధ్యాయులలో కొద్ది మంది శిక్షణ తరగతులకు హాజరైనవారు కూడా ఉన్నారు. అలాగే కొద్దిమంది పరీక్షా విధుల్లో ఉన్న వారు, కొద్దిమంది మెటర్నిటీ లీవులో ఉన్నవారు, కొద్దిమంది అనారోగ్య కారణంగా సెలవు తీసుకున్నవారు మరియు కొద్దిమంది అత్యవసర విధుల నిమిత్తం సెలవులో ఉన్నారు. అట్టి ఉపాధ్యాయులు మాత్రమే గైరాజరైనారు. ఏ ఒక్కరూ బాధ్యతా రాహిత్యంతో గైర్హాజరు కాలేదు. కావున జిల్లా విద్యా శాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పి ఆర్టి టీ యూటీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన డిఈఓ కి వినతి పత్రం అందజేశారు.

## జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

రాయికల్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు)



జగిత్యాలలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీలలో రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్ట వికాస్ జిల్లా స్థాయి లో ద్వితీయ బహుమతి సాధించాడు. మండల స్థాయి లో వాసాల మణిదీప్, మనోస్మిత ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యరాలు రమణి, సాంఘిక శాస్ర ఉపాధ్యాయులు దాసరి రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమం లో సాంఘిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రత%శీ%గపాణి రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, హనుమాన్ రెడ్డి 400మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయుడు రామస్వామి, విద్యార్థులు వికాస్, మాణిదీప్, మనోస్మిత, లను మండల పరిషత్ ఉపాధ్యక్షులు యాచామనేని మహేశ్వర్ రావు, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, తాజా మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, భాజపా మండల అధ్యక్షులు అన్నవేణి వేణు,గుర్రం మహేందర్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## కేజ్రీవాల్ ఆరోపణలపై బీజేపీ ప్రత్యి విమర్శలు

ఢిల్లీ కేంద్రంగా బీజేపీ-ఆప్ మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఇరు పార్టీలు మాటల-తూటాలు పేల్చుకుంటున్నాయి. 'ఆపరేషన్ లోటస్-2.0' అంటూ ఆప్ చేసిన ఆరోపణలపై బీజేపీ తాజాగా కౌంటర్ ఇచ్చింది. ఆప్‌కు చెందిన 7 మంది ఎమ్మెల్యేలను రూ.25 కోట్లకు బీజేపీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఢిల్లీ ఆప్ సర్కార్ ఆరోపించింది. ఈ ఆరోపణల నేపథ్యంలో క్రైమ్ బ్యాంచ్ పోలీసులు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లారు. ఆరోపణలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. ఆరోపణలపై తగిన ఆధారాలు ఇవ్వాలని పోలీసులు కోరారు. కానీ నోటీసు తీసుకునేందుకు సీఎం నిరాకరించారు. తాజాగా ఇదే అంశంపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందిస్తూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆప్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లిక్కర్ స్కామ్‌లో ఈడీ విచారణ ఎదుర్కోలేక కేజీవ్రాల్ తప్పించుకుని తిరుగుతున్నారని విమర్శించారు. కేజ్రీవాల్ వ్యవహరిస్తున్న తీరుపై ఆయన పెద్ద అతినీతిపరుడని ప్రజలకు అర్థమైందని చెప్పుకొచ్చారు.

# అయ్యా .. మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి ఆదుకోండి

**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులను వేడుకున్న ఎన్ఎం లు**

**చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు వినతి పత్రం**

**అహర్నిశలు పోరాటం చేస్తున్న ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు మధురిమ**



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



అయ్యా .. మమ్ము రెగ్యులరైజ్ చేసి ఆదుకోండి అంటూ ఎ ఎన్ ఎం ల సంఘం నాయకురాలు గాండ్ మధురిమ తో పాటు పలువురు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేతల ను వేడుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ల కార్యక్రమాలు జరిగితే అక్కడికి వెళ్లి విజ్ఞాపన పత్రాలు అందజేస్తున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులను వారు ప్రత్యేకంగా కలిసి దండం పెట్టీ వారికి జరిగిన, ఇంకా కూడా జరుగుతున్న అన్యాయాల గూర్చి వివరిస్తున్నారు. అర్హత ఉండి కూడా ఎన్నో విపత్తుల పరిస్థితుల్లో కూడా సేవలు అందించామని, మమ్ములను రెగ్యులర్ చేస్తూ, సమాన పనికి సమాన వేతనం తో పాటు చట్ట పరంగా ఉద్యోగ భద్రత, పిఎఫ్, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఎఎన్ఎం ల సంఘం రాష్ట్ర నాయకురాలు గాండ్ల మధురిమ అధ్వర్యంలో న్యాయం చేయాలని అహర్నిశలు పోరాటం చేస్తున్నారు. శనివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణా మెడికల్ కాంట్రాక్ట్స్ ఉద్యోగుల, వర్కర్స్ యూనియన్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర నాయకురాలు గాండ్ల మధురిమ లు వీరి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల క్షేమం కోసం, తల్లి-బిడ్డల ఆరోగ్యంతో పాటు అన్నిరకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఏఎన్ఎం, యూపిహెచ్ సి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 6 వేల మంది ఏఎన్ఎం ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు హామీ ఇచ్చారు. రెండవ ఏ ఎన్ ఎం లతో పాటు వివిధ రకాల రిక్రూట్మెంట్ అయి గత 17 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 6వేల మందిని రెగ్యులర్ చేయాలని కోరుతూ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు లను శనివారం కోరుట్లలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్స్ ఉద్యోగులు, వర్కర్స్ యూనియన్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర నాయకురాలు గాండ్ల మధురిమ, రమా, జ్యోతి , సుమలత, బాలమని, రాజేశ్వరి, సౌజన్య, రజిత, మధులతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మధురిమ మాట్లాడుతూ గత ఏడాది జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఏలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరినట్లు ఆమె విలేఖరులకు వివరించారు. గ్రామాల్లో అంటురోగాలు, ఇతర వ్యాధులు ప్రబలితే డాక్టర్లు కాదని ప్రజలతో మమేకమై ఏఎన్ఎం లు వైద్య సేవలు అందిస్తుంటారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను వదిలి సేవలందిస్తే ఇతర డిపార్ట్మెంట్ లలో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేసి మమ్మల్ని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం, శోచనీయమన్నారు. పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలన్నారు. 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 10 లక్షల ప్రమాద భీమా, ప్రతి ఏడాది యూనిఫామ్ అలవెన్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని మధురిమ కోరారు. సమస్యలను విన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారని మధురిమ తెలిపారు. ఇప్పటికైనా వీరి పోరాటం ఫలించి న్యాయం జరగాలని అందరం ఆశిద్దాం.

prajamantalau daily pages (04-02-24)F_times of varha main (13-2).qxd 2/3/2024 10:52 PM Page 6



## "టాస్" జిల్లా సమన్వయకర్తగా చెట్ పెల్లి స్వప్న

జగిత్యాల ఫిబ్రవరి 03(ప్రజామంటలు):



తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ హైద్రాబాద్ జగిత్యాల జిల్లా సమన్వయ కర్తగా చెట్ పెల్లి స్వప్న నియమితులయ్యారు. జగిత్యాల లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలోజీ విభాగాదిపతిగా పనిచేస్తున్న స్వప్నను జగిత్యాల సమన్వయకర్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, జోనల్ కోఆర్డినేటర్ విఠల్ నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందించారు. చెట్ పెల్లి స్వప్న నియామకం పట్ల గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీలత, వివిధ విభాగాదిపతులు జ్యోతి, మశ్రత్ బుతోల్, సమతలతోపాటు కొక్కుల రాజేష్, సుధాకర్, మనోహర్, శశి, శ్రీరామ్, విజ్ఞాన్, శమంత్ అభినందించారు.

## షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలి

జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కాని 181 మంది ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య.. బోయినపల్లి ప్రసాద్ రావు లు కోరారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి బి. జగన్ మోహన్ రెడ్డి కి ప్రాతినిధ్యం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి మాసంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు గైర్హాజరైన 181 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఖండిస్తు, షోకాజ్ నోటీస్ జారీచేసిన 181 మంది ఉపాధ్యాయులలో కొద్ది మంది శిక్షణ తరగతులకు హాజరైనవారు కూడా ఉన్నారు. అలాగే కొద్దిమంది పరీక్షా విధుల్లో ఉన్న వారు, కొద్దిమంది మెటర్నిటీ లీవులో ఉన్నవారు, కొద్దిమంది అనారోగ్య కారణంగా సెలవు తీసుకున్నవారు మరియు కొద్దిమంది అత్యవసర విధుల నిమిత్తం సెలవులో ఉన్నారు. అట్టి ఉపాధ్యాయులు మాత్రమే గైరాజరైనారు. ఏ ఒక్కరూ బాధ్యతా రాహిత్యంతో గైర్హాజరు కాలేదు., కావున జిల్లా విద్యా శాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తపస్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన డిఈఓ కి విన్నవించారు.

## మరణించిన జగిత్యాల వాసికు ప్రవాసీ సంఘం సాటా అండ

**జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత చేతుల మీదుగా ఆర్థిక సహాయం**

జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



సౌదీ అరేబియాలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన జగిత్యాల పట్టణానికి చెందిన రఫీయోద్దీన్ కమాల్ అనే ప్రవాసీయుడి కుటుంబానికి సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) అనే ప్రవాసీ సంఘం అండగా నిలిచింది. కమాల్ కూతురు మరియు భార్యల భవిష్యత్తు గూర్చి అలోచించిన సాటా మహిళ సభ్యురాళ్ళు తమ వంతుగా 1.5 లక్ష రూపాయాలను కుటుంబానికి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా శనివారం అందించారు. పరాయి దేశంలో కూడ తోటి తెలుగు వారికి అపన్న హస్తం అందించడానికి సాటా ప్రవాసీ సంఘం చేస్తున్న కృషిను ఈ సందర్భంగా అభినందించారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ఎడారి దేశంలోని తెలుగు వారందరి సంక్షేమం సాంస్కృతిక వికాసం కొరకు తమ సంస్థ వీలయినంతగా పని కృషి చేస్తుందని సాటా ప్రతినిధులు వి. మల్లేషన్, ముజ్జ మ్మీల్, రంజీత్, అబ్దుల్ రఫీక్, సైమన్ పీటర్ లు ఒక ప్రకటనలో పెర్కొన్నారు. సహాయం చేసిన వారెవరు కూడ తనకు వ్యక్తిగతంగా తెలియదని కానీ మానవతగా ముందుకు వచ్చి ఆదుకోన్న సాటా తెలుగు మహిళల సభ్యులందరికి మృతుని భార్య సుమేరా కృతజ్ఞతలు కూడ తెలిపింది.

## ఇమ్రాన్ ఖాన్, భార్య బుష్రా బీబీకి ఏడేళ్లు జైలు శిక్ష

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కి వరసగా అక్కడి కోర్టులు శిక్షల్ని విధిస్తున్నాయి. తాజాగా ఇస్లామిక్ పద్ధతులకు విరుద్ధంగా వివాహం చేసుకున్నాడనే కేసులో ఆయనకు, అతని భార్య బుష్రా బీబీకి పాక్ కోర్టు శనివారం 7 ఏళ్ల జైలు శిక్షను విధించింది. 2022 నుంచి ఇది ఇమ్రాన్ ఖాన్‌పై నాలుగో ఆరోపణ. అయితే, రెండు వరస వివాహాల మధ్య తప్పనిసరిగా విరామం (ఇద్దత్) పాటించాలనే ఇస్లామిక్ ఆచారాన్ని ఆరోపిస్తూ బుష్రా బీబీ మొదటి భర్త ఖవార్ మనేకా కేసు నమోదు చేశాడు.మనేకా తన మాజీ భార్య, ఇమ్రాన్ ఖాన్ పెళ్లికి ముందు నుంచే వివాహేతర సంబంధాన్ని కలిగి ఉన్నారని, రాళ్లతో కొట్టి చంపే శిక్ష విధించే నేరాన్ని కూడా ఆరోపించారు. రావల్పిండిలోని ఆడియాల జైలు ప్రాంగణంలో శుక్రవారం 14 గంటల పాటు విచారణ జరిగింది. ఈ రోజు సివిల్ జడ్జి ఖుద్రతుల్లా ఈ రోజు తీర్పును ప్రకటించారు. ఇద్దరు రూ. 5 లక్షల చొప్పున జరిమానా కట్టాలని ఆదేశించారు. తీర్పు వెలువరించిన సమయంలో ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీ ఇద్దరు కోర్టు హాలులోనే ఉన్నారు. ఇదిలా ఉంటే, ఈ వారం ప్రారంభంలో ఇమ్రాన్ ఖాన్‌ని సైఫర్ కేసులో 10 ఏళ్లు, తోషాఖానా అవినీతి కేసులో 14 జైళ్ల జైలు శిక్ష పడింది. గతేడాది ఆగస్టు నెలలో ఇమ్రాన్ ఖాన్‌ని తోషాఖానా కేసులో దోషిగా నిర్ధారించబడిన తర్వాత ఆయన్ను అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అతను జైలులోనే ఉంటున్నాడు. ఇస్లామిక్‌కి విరుద్ధంగా పెళ్లి చేసుకున్నాడనే కేసులో దోషిగా తేలిన తర్వాత ఇమ్రాన్ ఖాన్ విలేకరులతో మాట్లాడుతూ..తనను, తన భార్యను అవమానించడానికే ఇలా చేశారని అన్నారు.

# నల్లమట్టి అక్రమ రవాణా తరలింపు ఆగేది ఎన్నడు ?

**చెరువులో మట్టిని మాయం చేస్తున్న మట్టి మాఫియా**

**నల్లమట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న వైనం**

**తూ..తూ.. మంత్రంగానే అధికారుల పర్యవేక్షణ**

**కరువైన రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ**

**అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా పట్టించుకోని వైనం**

హుస్నాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):





సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి, గాంధీనగర్ గ్రామాల అనుసంధానంలో ఉన్న ఊర చెరువు నుండి నల్ల మట్టిని అక్రమంగా జెసిబిల సహాయంతో ట్రాక్టర్లలో ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ వ్యవహారం గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న కూడా రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. చెరువులోని నల్ల మట్టిని ఇటికబట్టీలకు ఒక ట్రిప్పు 1400 నుండి 1600 రూ.ల వరకు అమ్ముకుంటూ, మట్టి మాఫియా లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా మట్టిని తరలిస్తున్నారు. ఈ వ్యవహారంపై గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా కంప్లైంట్ ఇచ్చినప్పటికిని పట్టించుకోవడం లేదని మాజీ ఉప సర్పంచ్ దుంద్ర రాంబాబు, గద్ద అరుణ్, గ్రామస్తులు వాపోతున్నారు. చెరువులో మట్టి తరలించేటప్పుడు లోతు అంచనా కూడా వేయలేని విధంగా ఇష్టానుసారంగా పెద్ద పెద్ద గుంతలు తవ్వుతున్నారు. మట్టిని తవ్వడం కోసం ప్రత్యేకంగా కూలీలను ఏర్పాటు చేసి వారి సహాయంతో చెరువులో ఉన్న మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఈ మట్టి తరలింపు వ్యవహారం ప్రతిరోజు జరుగుతున్న కూడా అధికారులు ఎవరూ కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. మట్టి తరలింపు చేయడం వల్ల ఉపాధి హామీ కూలీలకు పని కొరత ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాకుండా పరిసర ప్రాంతాల్లో ఉండే బావుల భూగర్భ జలాలు ఎండిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొంతమంది రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ వ్యవహారాన్ని ఆపకపోతే చెరువులో ఉన్న సహజ వనరులను తరలించడం వల్ల రైతులు నష్టపోయే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. కొన్ని ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు కూడా సరిగ్గా లేవు. ట్రిప్పులు ఎక్కువ పడాలని ఆశతో రోడ్డుపై ట్రాక్టర్లను అతివేగంతో నడుపుతున్నారు. మట్టి తరలింపు ఆపేందుకు ప్రయత్నించిన వారిపై కూడా దాడులు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి మట్టి తరలింపు ఆపకపోతే జిల్లా స్థాయిలో ఉన్న కలెక్టర్ కు కంప్లైంట్ ఇస్తామని గ్రామస్తులు తెలిపారు.

## గొల్లపల్లిలో పట్టపగలే చోరీ

గొల్లపల్లి ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండల కేంద్రంలోని బెస్తపల్లికి చెందిన మూట రాజబోయి ఇంట్లో గుర్తు తెలియని మహిళలు చోరీకి పాల్పడ్డ సంఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామానికి చెందిన రాజబోయి ముంబాయ్‌కి వలస వెళ్లి అక్కడే జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల దీపావళి దీపావళి పండగ, వేసవి సెలవులకు ఇంటికి కుటుంబంతో సహా వచ్చి గడిపి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉన్నట్లు గమనించిన గుర్తు తెలియని మహిళలు ఇంటి పక్కన పాత సామాగ్రి ఏరుకుని రెక్కి నిర్వహిచారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం ఇంటి తాళాలు పగులగొట్టి తాళాన్ని కోసివేసి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న విలువైన ఇత్తడి, వెండి సామాగ్రి ఎత్తుకెళ్లారు. స్థానికంగా ఉన్న ఓ మహిళ వారిని గమనించి అడ్డుకునే ప్రయత్నం చేసింది. మహిళ నుంచి తప్పించుకుపోయిన ఐదుగురు మహిళలు గ్రామ శివారులోని పత్తి చేలు నుంచి శివారు వైపు పారిపోయారు. అప్పటికే విలువైన సామాగ్రి ఎత్తుకెళ్లారు. చివరి సమయంలో మహిళ కంట పడటంతో తప్పించుకుని పారిపోయారు. తాళం వేసిన ఇంట్లో స్థానికులు పరిశీలించగా సామాగ్రి చిందరవందరగా పడి ఉంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారి కుటుంబ సభ్యులైన మూట భూమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఆరునెలల క్రితం నాగుల గురువయ్య ఇంట్లో ఇలాగే చోరీ జరిగింది. ఏడాది క్రితం బూసర్తి మల్లయ్య ఇంట్లో చోరీ జరిగింది. కాగా, వీరంతా ముంబాయ్‌లో వలస ఉంటున్నారు. గతంలో కూడా బిస్తపల్లిలో ఇదే రీతిన చోరీ జరగడం చర్చనీయాంశంగా మారింది.

## కవిత నిజామాబాద్‌లో పోటీ చేసి గెలవాలి

**దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**



హైదరాబాద్ : హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ లో పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ. ఆమెతో పాటు వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. మళ్ళీ నిజామాబాద్ లో పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు కొండా సురేఖ. నిన్న కవిత మాట్లాడుతూ ప్రభుత్వం పై చాలా మాటలు మాట్లాడారని, ఇంద్రవెల్లి సభ పై కవిత ప్రభుత్వం డబ్బులు వినియోగించారాని మాట్లాడుతుందన్నారు కొండా సురేఖ. మలిదశ ఉద్యమకారులకు ఏమి చేస్తారు అని మాట్లాడుతుందని, ప్రియాంక గాంధీ తో రెండు గ్యారెంటీలు ఏ విధంగా అమలు చేస్తారు అని అంటుందన్నారు. హిమన్షు ఏ హోదా తో రాములవారికి పట్టు వస్త్రలు సమర్పించారని, గతంలో అమెరికాలో అంట్లు తోముకునే మీరు మాట్లాడుతారా? అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ రాణి నువ్వు మాట్లాడితే ప్రజలు నవ్వుతారంటూ ఆమె హెద్దెవ చేశారు. మమ్ములను విమర్శించే ముందు మీ విపులను చూసుకోవాలని, మమ్ములను విమర్శించే అర్హత మీకు లేదన్నారు కొండా సురేఖ. కవిత దమ్ముంటే నిజామాబాదు లో మళ్ళీ పోటీ చేసి గెలువాలని, జ్యోతి రావు పూలె మీద మాట్లాడుతుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలనుండి లేని ప్రేమ ఇప్పుడే వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. గత ప్రభుత్వ ఎమ్మెల్యే లు కబ్జాలకు, రౌడీయిజం కే పరిమితం అయ్యారని, గతంలో ఎం పనులు జరిగినాయో ఎమ్మెల్యే నిధులులను కూడా వాడుకోలేక పోయారు, సిఎంఎఫ్, సీడీఫ్ ఫండ్ లను వాడుకోలేకపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ పై సవతి తల్లి ప్రేమ చూపెట్టిందని, వరంగల్ ఎమ్మెల్యే 3కోట్ల నిధులు కూడా వాడుకోలేదన్నారు కొండా సురేఖ. వరంగల్ ను రెండో అతి పెద్ద సిటీగా తయారు చేస్తామని, వర్ధన్నపేట లో నూతనంగా గ్రౌండ్ ను నిర్మిస్తామన్నారు. వరంగల్ బస్టాండ్ ను నూతనంగా నిర్మిస్తామని, ఆరు గ్యారెంటీ లు అమలు చేసే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

## నాపై కుట్రలు చేస్తున్నారు

**మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్నందుకే ఆరోపణలు**

**దళితబంధులో ఎలాంటి స్కాంలు జరగలేదు**

**62 లక్షలు తీసుకున్నానన్నది శుద్ధ అబద్ధం**

**మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి**

హైదరాబాద్ : జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దళిత బంధు కోసం డబ్బులు తీసుకున్నారని ఆయన ఫామ్ హౌస్ ముందు ఆందోళన చేసిన ఘటనపై ఆయన స్పందిస్తూ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్న అందుకే నాపై ఇలా కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలిదశ ఉద్యమంలోనే పాల్గొన్నానని, 2002 లో కేసీఆర్ చిత్తశుద్ధి, వాక్ చాతుర్యంతో చేరానన్నారు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. నియోజకవర్గం అభివృద్ధి లో భాగంగా ఎవరికైనా బాధ కలిగిస్తే మన్నించండని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీనే దేవాలయం కేసీఆర్ ఒక దేవుడు అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా%"% టికెట్ విషయంలో కుటుంబ సమస్య తీసుకొచ్చి టికెట్ రాకుండా చేశారని, కేసీఆర్ మాట పై గెలిచే సీటు త్యాగం చేశానని ఆయన అన్నారు.ఇప్పుడు ఎంపీ టికెట్ వస్తుందనే అక్కసుతో నాపై అబాండాలు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దళిత బంధు పై డబ్బులు తీసుకొన్నానని.. దళితబంధు పై ఎలాంటి స్కాంలు జరగవద్దని ఆనాడు ప్రెస్ మీట్ పెట్టి చెప్పానన్నారు. 62 లక్షలు తీసుకున్నానని అంటున్నాడు అది శుద్ధ అబద్ధమని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ నేపథ్యంలో వంద ఎకరాలు అమ్మి పార్టీ కోసం ఖర్చు పెట్టానని ఆయన అన్నారు. అది నాకు చాలా సంతృప్తని ఇచ్చిందన్నారు ముత్తిరెడ్డి. ఏ మండలంలో ఫ్రాడ్ జరగలేదు ఒక మద్దూరు మండలంలోని జరిగిందని, నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. బద్దిపడగ కృష్ణారెడ్డి దళితుల దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేయాలన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతీసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు ముత్తిరెడ్డి.

## టాయిలెట్స్ నుండి స్ట్రీట్ లైట్స్ వరకు కేంద్రం నిధులే

**ఎంపీ నిధుల నుండి కరీంనగర్ జైలులో అంబులెన్స్, ల్యాబ్ అందించాం**

**కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్**

హైదరాబాద్ :టాయిలెట్స్ నుండి స్ట్రీట్ లైట్స్ వరకు నిధులు ఇచ్చింది కేంద్రమే..అని బండి సంజయ్ అన్నారు. ఎంపీ నిధుల నుండి కరీంనగర్ జైలులో అంబులెన్స్ ,ల్యాబ్ అందించారు. కరీంనగర్ కి బండి సంజయ్ ఏం చేశాడు అని వినోద్ ,పొన్నం నన్ను అడుగుతున్నారని మండిపడ్డారు. నేను ఏం చేశానో వినోద్ రావు వరంగల్ వెళ్ళేప్పుడు , పొన్నం హుస్నాబాద్ లో తిరిగేప్పుడు చూడాలన్నారు. కరీంనగర్ లో లేదా రైల్వే స్టేషన్ ని చూస్తే నేనేం చేశానో తెలుస్తదన్నారు. టాయిలెట్స్ నుండి స్ట్రీట్ లైట్స్ వరకు నిధులు ఇచ్చింది కేంద్రమే అన్నారు. స్మార్ట్ సిటీకి నిధులు ఎవరిచ్చారో లెక్కలు చూస్తే తెలుస్తదన్నారు. అద్వానీకి భారత రత్న ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. క్విట్ ఇండియా ,ఎమర్జెన్సీ.,అయోధ్య పోరాటం లో పాల్గొన్న అద్వానీ కి భారత రత్న ఇవ్వడం సంతోషమని తెలిపారు. బిఆర్ఎస్ ఎంపీ ఎన్నికల కోసం చేసిన సర్వే రిపోర్ట్ నా దగ్గరికి వచ్చిందన్నారు. సర్వేలో అంతా బీజేపీ ,మోడీ అని రావడం బిఆర్ఎస్ నాయకులు కంగారు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పై దేశ ద్రోహం కేసు పెట్టాలన్నారు. దేశాన్ని విభజించాలి అంటూ కాంగ్రెస్ ఎంపీ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. టెరరిస్టులు, ఉగ్రవాదులు చెసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వారు సపోర్ట్ చేస్తున్నారని తెలిపారు. ఇండియా కూటమి విచ్ఛినం అవుతుండటంతో ఇలాంటి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కూడా ఇలానే మాట్లాడిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. అయోధ్య రామాలయనికి అనుకూలంగా బీజేపీ ఉందని తెలిపారు. దమ్ముంటే కాంగ్రెస్ వైఖరి ఏంటో రేవంత్ చెప్పాలన్నారు. రామాలయానికి కాంగ్రెస్ వ్యతిరేకమైతే బయటికి వచ్చి చెప్పండని అన్నారు. బీజేపీ రామాలయం కట్టింది, అది తీసేసి బాబ్రీ మసీద్ కడతామని చెప్పే దమ్ము కాంగ్రెస్ బిఆర్ఎస్ కి ఉందా? అన్నారు. మేము హిందువులం అని చెప్పుకోలేని కుహనా లౌకిక వాదులు బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి నోటి నుండి జై శ్రీరామ్ అనిపించింది బీజేపీ అన్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసాలు

**అదుపులో నలుగురు గుజరాతీలు**

హైదరాబాద్ : హైదరాబాద్ లో ఫేక్ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లక్షలు కాజేస్తున్న ముఠాను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను ఇవాల సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో అమాయకులను కేటుగాళ్లు బురిడీ కొట్టించారు. ఫ్లోరా సొల్యూషన్స్ లో డేటా ఎంట్రీ ఉద్యోగాలు అని సోషల్ మీడియాలో ప్రకటనలు ఇవ్వడంతో నిరుద్యోతులు దానికి ఆశపడ్డారు. వారిచ్చిన నెంబర్లకు కాల్ చేసి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అయితే.. ఉద్యోగాల్లో చేర్చుకున్న తర్వాత కంపెనీ రూల్స్ అతిక్రమించారని ఫేక్ నోటీసులు పెట్టి.. కేసు నమోదు చేయకుండా ఉండాలంటే డబ్బులు కట్టాలని బెదిరించి డబ్బులను తీసుకునేవారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు.. 25 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమాయకులను ముఠా మోసం చేసింది. ఇదే తరహాలో హైదరాబాద్ కి చెందిన యువతిను మోసం చేసిన కేటుగాళ్లు. ఫేక్ లీగల్ నోటీసులతో బెదిరించి.. పలు దగాల్లో 6 లక్షల 17 వేల రూపాయలు దండుకున్నారు. దీంతో మోసపోయానని గ్రహించిన యువతి చివరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు గుట్టు బయటకు వచ్చింది. దీంతో కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం పోలీసులు రంగంలోకి దిగి ముఠాను అదుపులో తీసుకున్నారు. గుజరాత్ కి చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పై దేశ వ్యాప్తంగా 358 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తెలంగాణ వ్యాప్తంగా 28 కేసులు.. సైబరాబాద్ పరిధిలో 11 కేసులు నమోదైనట్లు గుర్తించారు. ఇలాంటి ఫేక్ ముఠా చేతుల్లో నిరుద్యోగులు మోసపోవద్దంటూ పోలీసులు సూచించారు.

prajamantalu daily pages (04-02-24)F times of vartha mass (13-2).qxd 2/3/2024 10:52 PM Page 7



## బుమ్రా సరికొత్త చరిత్ర..



ఇంగ్లండ్‌తో రెండో టెస్టు సందర్భంగా టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. వైజాగ్ మ్యాచ్‌లో శనివారం నాటి ఆటలో ఆకాశమే హద్దుగా చెలరేగిన ఈ ఫాస్ట్‌బౌలర్.. అంతర్జాతీయ టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అంతేకాదు.. అతి తక్కువ బంతుల్లోనే ఈ ఘనత సాధించిన భారత తొలి బౌలర్‌గా రికార్డుల కెక్కాడు. రెండో రోజు ఆటలో భాగంగా ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(47)ను అవుట్ చేసి బుమ్రా ఈ ఫీట్ నమోదు చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో తన అద్భుత నైపుణ్యాలతో ఆకట్టుకున్న పేస్ గుర్రం బుమ్రా.. మొత్తంగా ఆరు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా రెండో రోజు ఆటలో భాగంగా జో రూట్‌తో వికెట్ల వేట మొదలుపెట్టిన బుమ్రా.. తర్వాత ఒలీ పోప్, జానీ బెయిర్ స్టో, బెన్ స్టోక్స్, టామ్ హార్ట్లీలను కూడా అవుట్ చేసి.. జేమ్స్ ఆండర్సన్‌తో ముగించాడు.ఇతర బౌలర్లలో స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ మూడు, అక్షర్ పటేల్ ఒక వికెట్ తీయగా.. ఇంగ్లండ్ 253 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ క్రమంలో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా ఆట పూర్తయ్యేసరికి 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 15, రోహిత్ శర్మ 13 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇక అంతకుముందు టీమిండియా 396 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను ముగించిన విషయం తెలిసిందే.

## గాల్లోకి ఎగిరి, కళ్లు చెదిరే క్యాచ్..



అండర్ 19 ప్రపంచకప్ 2024 దక్షిణాఫ్రికాలో జరుగుతుంది. ఇందులో ఇప్పుడు సూపర్-6 రౌండ్‌లో జట్లు తలపడుతున్నాయి. ఇందులో ఒక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు వెస్టిండీస్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ స్టీఫెన్ పాస్కల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు 8 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అయితే, ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ ఆటగాడికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ కెప్టెన్ స్టీఫెన్ పాస్కల్ క్యాచ్ పట్టడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 42వ ఓవర్ చివరి బంతికి ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ రాఫెల్ మెక్‌మిలన్ శక్తివంతమైన షాట్ ఆడాడు. అప్పుడు పాయింట్ వద్ద నిలబడి పాస్కల్ గాలిలో ఎగిరి అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్ చాలా ప్రమాదకరంగా ఉండడంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లు సైతం ఉలిక్కిపడ్డారు. ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియోను ఐసీసీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## హాలీవుడ్ నటుడు డాన్ ముర్రే మృతి

సినీ పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ హాలీవుడ్ నటుడు 'బస్ స్టాప్', 'నాట్స్ ల్యాండింగ్' చిత్రాల ఫేమ్ డాన్ ముర్రే కన్నుమూశారు. 94 ఏళ్ల డాన్ ముర్రే అనారోగ్యంతో మృతి చెందినట్లు అతని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇక డాన్ ముర్రే మరణ వార్తతో హాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో విషాదం అలుముకుంది. ఆయన మృతి పట్ల పలువురు హాలీవుడ్ ప్రముఖులు, ఆయన అభిమానులు సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1929 జూలై 31న లాస్ ఏంజెల్స్‌లో జన్మించిన డొనాల్డ్ పాట్రిక్ ముర్రే 1951లో తెరకెక్కిన 'ది రోజ్ టాటూ' అనే సినిమాతో చిన్న వయసులోనే హాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక తాను నటించిన 'బస్ స్టాప్' సినిమా అయితే డాన్ ముర్రే సినీ జీవితంలో ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.

# ఇంగ్లండ్‌ను ఉతికి 'ఆరే'సిన బుమ్రా

### టీమిండియాకు 143 పరుగుల ఆధిక్యం

### చెలరేగిన బుమ్రా, కుల్దీప్

### డబుల్ సెంచరీతో కదం తొక్కిన యశస్వీ జైస్వాల్

### తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు భారత్ ఆలౌట్

### ముగిసిన రెండో రోజు ఆట..





ఇంగ్లండ్ తో జరుగుతోన్న రెండో టెస్టులో టీమిండియా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. విశాఖపట్నం డా. వై.ఎస్.రాజ శేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం వేదికగా జరుగు తోన్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ లో 253 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో టీమిండియాకు 143 పరుగుల ఆధిక్యం లభించింది. ఇంగ్లండ్ తరఫున ఓపెనర్ జాక్ క్రాలే అత్యధికంగా 76 పరుగులతో ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ 47 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో టీమిండియా తరఫున మెరిసిన జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీయగలిగాడు. రెండో టెస్టు మ్యాచ్ రెండో రోజు తొలి సెషన్ లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ ను 396 పరుగులకు ముగించింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇం గ్లండ్‌ను భారత బౌలర్లు చావు దెబ్బ తీశారు. జస్ప్రీత్ బుమ్రా విధ్వంసక దాడితో 55.5 ఓవర్లలో 253 పరుగులకే కుప్పకూలింది ఇంగ్లండ్. దీంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగుల భారీ ఆధిక్యం సాధించింది. ఇంగ్లండ్‌లో జాక్ క్రౌలీ 76, బెన్ స్టోక్స్ 47 పరుగులు చేశారు. జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియా తరఫున అత్యధికంగా 6 వికెట్లు పడగొట్టాడు. టీమ్ ఇండియా 396 పరుగులకు సమాధానంగా బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ కు ఓపెనర్లు శుభారంభం అందించారు. ఓపెనింగ్ జోడీ జాక్ క్రౌలీ-బెన్ డకెట్ 59 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జాక్ క్రౌలీ, ఆలీ పోప్ ఇద్దరూ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత జట్టు బౌలర్లు చెలరేగారు. జాక్ క్రౌలీ, బెన్ స్టోక్స్ మినహా ఇంగ్లండ్ నుంచి ఎవరూ టీమ్ ఇండియా ఇచ్చిన 396 పరుగులకు సమాధానంగా ఇంగ్లండ్ తొలి 2 వికెట్లకు అర్ధ సెంచరీలు నమోదు చేసింది. ఓపెనింగ్ జోడీ జాక్ క్రౌలీ-బెన్ డకెట్ 59 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పా రు. జాక్ క్రౌలీ మరియు ఆలీ పోప్ ఇద్దరూ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత జట్టు బౌలర్లు నిర్ణీత దూరంలో ఇంగ్లండ్ జట్టు వికెట్ తీసి త్వరగానే ఆలౌట్ చేశారు. జాక్ క్రౌలీ, బెన్ స్టోక్స్ మినహా ఇంగ్లండ్ నుంచి ఎవరూ భారీ ఇన్నింగ్స్ లు ఆడలేకపోయారు. టీమిండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. 277 బంతుల్లో 18 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 200 పరుగుల మార్క్ అందుకు న్నాడు. మరో వైపు ఇవాళ తొలి సెషన్ ప్రారంభమైన కాసేపటికే రవిచంద్రన్ అశ్విన్ (20) అవుట్ అయ్యాడు. కుల్దీప్ యాదవ్ తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్ కొనసాగిస్తున్నారు. అయితే, యశస్వి జైస్వాల్ తన టెస్టు కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించాడు. తొలి రోజు భారత్ 6 వికెట్లకు 336 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి యశస్వి జైస్వాల్ 179 పరుగులు, అశ్విన్ 5 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. భారత జట్టు తన స్కోరును 400 దాటించేం దుకు ప్రయత్నిస్తుండగా జైస్వాల్ తన మొదటి డబుల్ సెంచరీని సాధించాడు. ఇప్పటి వరకు షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్ రెహాన్ అహ్మద్ తలో రెండు వికెట్లు తీసుకోగా.. టామ్ హార్ట్లీ ఒక్క వికెట్ తీసుకున్నాడు. ప్రస్తుతం భారత్ స్కోర్ 7 వికెట్ల నష్టానికి 382 పరుగులు చేసింది.

### భారత్ ప్లేయింగ్ 11:

యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, శ్రేయాస్ అయ్యర్, రజత్ పాటిదార్, శ్రీకర్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ముఖేష్ కుమార్.

### ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్:

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్, జేమ్స్ ఆండర్సన్.

# వివాదాలకు కేరాఫ్ పూనమ్ పాండే..



చనిపోయానంటూ చెప్పి వార్తల్లో ఉండడం ఒక్క పూనమ్ పాండేకు మాత్రమే చెల్లింది. వివాదాస్పద నటి పూనమ్ పాండే చనిపోలేదని, బతికే వున్నానని ఒక ప్రకటనలో చెప్పింది. సర్వైకల్ క్యాన్సర్ తో పూనమ్ పాండే చనిపోయిందని ఒక పోస్ట్ పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, వివాదాలతో ఎక్కువగా వార్తలో వున్న నటి. ఆమె క్యాన్సర్ తో చనిపోయింది అనే వార్త విని కొంతమంది సెలెబ్రిటీలు సంతాపం తెలియచేసారు. ఈరోజు ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పింది. ఆమె చేసిన పనికి నెటిజన్స్ నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్స్ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలి పోనుంది. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు. 2011లో భారతదేశం ప్రపంచ క్రికెట్ కప్ ని గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలో తిరుగుతానని ప్రకటించింది. అప్పుడు ఆమె వార్తల్లో వుంది వివాదంగా మారింది. ఆ మరుసటి సంవత్సరం ఐపీఎల్ జట్టు కొలకత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంటే, అప్పుడు పూనమ్ పాండే సామజిక మాధ్యమంలో నగ్నంగా వున్న ఫోటో పెట్టి మళ్ళీ వివాదంలోకి ఎక్కింది. తన వైవాహిక జీవితం గురించి కూడా వివాదం రేపింది. తాను డేటింగ్ చేసిన అబ్బాయినే పెళ్లిచేసుకుంది, పెళ్ళైన కొన్నిరోజులకే అతనిమీద గృహ హింస నేరం పెట్టింది, మళ్ళీ అతనితో కలిసిపోయింది. తన పేరు మీద ఒక యాప్ ని విడుదల చేసింది, మళ్ళీ ఆ యాప్ ని డిలీట్ చేసింది. ఇలా ఎప్పుడూ వివాదంలో వుండే పూనమ్ పాండే ఈసారి ఈ సర్వైకల్ క్యాన్సర్ పేరుమీద చనిపోయినట్టుగా నిన్న లేదు బతికే వున్నాను అని ఈరోజు అంటూ ఇంకో వివాదం సృష్టించింది. ఇప్పటివరకు ఈమె జీవితం అంతా ఇలా వివాదాలతో సాగుతూ ఉండటం ఆశ్చర్యకరమైన అంశం.

# శింబు,వరలక్ష్మి పెళ్లిపై ర్యూమర్స్



కోలీవుడ్‌లో మోస్ట్ బ్యాచిలర్ హీరో, హీరోయిన్ల జాబితాలో శింబు, వరలక్ష్మి శరత్‌కుమార్ ఉన్నారు. అయితే, వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ మూడు నాలుగు రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. గతంలోనూ వీరిద్దరిపై ఇలాంటి వార్తలే వచ్చాయి. దీనికి బలమైన కారణం లేకపోలేదు. వీరిద్దరూ హీరోహీరోయిన్లుగా కలిసి నటించడం, సినీ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారు కావడం, పైగా వీరి తల్లిదండ్రులు మంచి స్నేహితులవడంతో ఈ వార్తలు నిజమై ఉంటాయని భావించారు. పైగా, శింబు పుట్టిన రోజైన ఫిబ్రవరి 3న శుభవార్తను వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో వరలక్ష్మితో పెళ్లి గురించిన ప్రకటనే అయ్యింటుందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో శింబు, వరలక్ష్మి ఈ వదంతులపై వేర్వేరుగా స్పందించారు. 'నేను, వరలక్ష్మి మంచి స్నేహితులం. నేను ఆమెను వివాహం చేసుకోవడం లేదు' అంటూ శింబు స్పష్టం చేస్తే.. 'శింబుకు నాకు పెళ్లి జరగడం లేదు. అతను నా స్నేహితుడు' అని వరలక్ష్మి శరత్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. దీంతో శింబు, వరలక్ష్మి శరత్ కుమార్‌ల పెళ్లి అనే వదంతులకు ఫుల్‌స్టాఫ్ వారిద్దరే పెట్టేశారు. ఇక వీరిద్దరూ నటులుగా బిజీబిజీగా ఉన్నారు. రీసెంట్‌గా వచ్చిన 'హను-మాన్' (ఊజీనిబీ-ఓజీని) సినిమాతో వరలక్ష్మి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంటే.. కాస్త గ్యాప్ తర్వాత శింబు హీరోగా వరస సినిమాలు చేస్తున్నారు. శింబు హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మించనున్న చిత్ర ఫస్ట్ లుక్‌ని తాజాగా విడుదల చేశారు. ఇక పెళ్లి అనే విషయంలోకి వస్తే.. వీరిద్దరి విషయంలోనూ పెళ్లి వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా శింబు విషయంలో నిశ్చితార్థం వరకు వెళ్లి.. పెళ్లి ఆగిపోయిన రోజులున్నాయి. హీరోయిన్ హన్సిక తో శింబు పెళ్లి వ్యవహారం ఏమైందో అందరికీ తెలిసిందే. అలాగే ఇంకో ఇద్దరు ముగ్గురు హీరోయిన్ల పేర్లు కూడా శింబు విషయంలో ఆ మధ్య బాగా వినిపించాయి. వరలక్ష్మి విషయానికి వస్తే హీరో విశాల్ తో ఆమె పెళ్లి కూడా దాదాపు పీటల వరకు వెళ్లి ఆగిపోయింది. ఇప్పుడు కొత్తగా శింబు అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. అయితే ఇద్దరూ వెంటనే స్పందించి.. ఆదిలోనే ఈ వార్తలకు బ్రేక్ వేశారు.

## నా సినిమా చూడండి

### ఏడుస్తూ వేడుకున్న సోహెల్

బిగ్ బాస్ ఇంట్లోకి వచ్చి బాగా పాపులర్ అయిన సోహెల్ సినిమా 'బూట్ కట్ బాలరాజు' విడుదలైంది, ఈ సినిమాతో అతను నిర్మాతగా కూడా మారాడు. శ్రీనివాస్ కోనేటి ఈ సినిమాకి దర్శకుడు, ఇందులో మేఘలేఖ కథానాయకురాలు, ఇంకో బిగ్ బాస్ ఫేమ్ సిరి హనుమంత్ కూడా ఇంకో కథానాయికగా కనపడుతుంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనపడగా, ఇంద్రజ ఇంకో ముఖ్యపాత్రలో కనపడింది. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. అయితే ఈ సినిమాకి అటు విమర్శకుల నుండి గానీ, ఇటు ప్రేక్షకుల నుండి గానీ అంత స్పందన లభించలేదు.

ఒక మల్టిప్లెక్స్ లో ఈ సినిమా చూడటానికి సోహెల్ వచ్చాడు. సినిమా అయ్యాక బయటకి వచ్చి కళ్ళనీరు పెట్టుకొని తన సినిమా చూడమని అందరికీ విజ్ఞప్తి చేసాడు. 'బిగ్ బాస్ లో వున్నప్పుడు వేలకొద్దీ కామెంట్స్ సోహెల్, సోహెల్ అంటూ పెట్టారు కదన్నా. ఇప్పుడేమైంది అన్నా, అందరూ వెళ్లండన్నా నా సినిమాకి, చూడండి అన్నా నా సినిమాని,' అని వేడుకుంటూ కళ్లనీళ్లు పర్యంతం అయ్యాడు. పక్కనే వున్న అవినాష్ సోహెల్ ని ఊరడిస్తూ కనిపించాడు. ఒక మంచి సినిమా తాను తీసాను అని, కుటుంబ సభ్యులు అందరితో చూసే విధంగా తన 'బూట్ కట్ బాలరాజు' సినిమా ఉంటుందని, అందుకే అందరూ వెళ్లి చూడాలి అని వేడుకున్నాడు. 'ముద్దు పె÷-టటె సీన్స్ చేసి చూపించాలా,' అని వాపోయాడు. తాను అలంటి సినిమా చెయ్యలేదని, చెల్లితోటి, అక్కతోటి, తమ్ముడు, చిన్నపిల్లలతో చూసే సినిమా చేశాను అని, అలాగే ఈ సినిమాకి ఉన్నదాంట్లో ఎంత చెయ్యాలో అంత చేసాను అని చెప్పుకొచ్చాడు. కంటెంట్ వున్న సినిమాని ఎలాగు ఎంకరేజ్ చేస్తారు, అలాగే తన సినిమాని కూడా చూడాలని చెప్పుకొచ్చాడు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అందరూ థియేటర్ కి వెళ్లి తన సినిమా చూడాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసాడు. పక్కన వున్న అవినాష్ శనివారం, ఆదివారం వీకెండ్ వస్తోంది, అందరూ చూస్తారు నీ సినిమాని అని సోహెల్ ని సముదాయించాడు.

## ఆదిపర్వంలో మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం 1974 నుంచి 1992 మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారత దేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com